# వాస్తవ తెలంగాణ

RNI NO:TELTEL/2022/81794

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER








ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ | సంపుటి : 11 | సంచిక : 314 | పేజీలు : 6 | వెల: రూ : 2 | శుక్రవారం , 5- ఏప్రిల్ 2024


## బాబూ జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు మరువలేనివి



హైదరాబాద్ , వాస్తవ తెలంగాణ న్యూస్ : స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాన మంత్రి బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతిని పురస్కరించుకొని బాబూజీ సేవలను సీఎం స్మరించుకున్నారు. అత్యంత పేదరికంలో జన్మించినజగ్జీవన్ రామ్ అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగారని పేర్కొన్నారు.జాతీయోద్యమంలో పాల్గొన్న ఆయన రాజ్యాంగ పరిషత్ సభ్యునిగానూ సేవలందించారని, స్వాతంత్ర్యానంతరం తొలి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ మంత్రివర్గంలో తొలి కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి కార్మిక సంక్షేమానికి పాటుపడ్డారన్నారు. కార్మిక పక్షపాతిగా గుర్తింపు పొందిన బాబూజీ రెండు దఫాలు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగానూ సేవలు అందించారని తెలిపారు.దేశవ్యాప్తంగా కరవు తాండవిస్తున్నప్పుడు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవం విజయవంతంలో కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. అంటరానితనం, కుల వివక్ష నిర్మూలనకు బాబూజీ పోరాడారని, దళితుల అభ్యున్నతికి ఎంతగానో పాటుపడ్డారని సీఎం పేర్కొన్నారు. జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగిస్తామన్నారు.

## జులైలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై సదస్సు : మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్ : ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై విస్తృత పరిశోధనలు, ఆవిష్కరణలను ప్రోత్సహిస్తామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. గురు వారం హైదరాబాద్‌లో టెక్‌హబ్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. జులైలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై సదస్సు నిర్వహిస్తామన్నారు. ఏఐ సిటీకి 200 ఎకరాలు కేటాయించామన్నారు. అలాగే స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేసి ఐటీ పరిశ్రమ అవసరాలు తీరుస్తామని పేర్కొన్నారు. సాఫ్ట్‌వేర్ పరిశ్రమను రాష్ట్రమంతా విస్తరించేలా చేయడమే తమ లక్ష్యం అన్నారు.

## జనంలో జగన్.. క్యాడర్‌లో జోష్..



డినెత్తిన నిప్పుల కురిపిస్తున్న భానుడితో పోటీ పడి సాగుతోంది.. సీఎం వైఎస్ జగన్ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో కొనసాగిన 8వ రోజు యాత్రకు కూడా జన కేరటం పోటెత్తింది. వైసీపీ అధినేతకు అడగడుగునా అపూర్వ స్వాగతం లభించింది.8వ రోజు మేమంతా సిద్ధం బస్సుయాత్ర రాత్రి బస చేసిన గురవరాజుపల్లె నుంచి ప్రారంభమయింది. గురవరాజుపల్లెలో సీఎం జగన్‌కు ప్రజలు ఘన స్వాగతం పలికారు. తరలివచ్చిన ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు కదలారు జగన్. ఈ సందర్భంగా మహిళల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మల్లవరం మీదుగా ఏర్పేడు బయల్దేరింది బస్సుయాత్ర. తనను కలిసి ఫోటో దిగేందుకు పరిగెట్టి వస్తున్న అభిమానిని పిలిచి జగన్ సెల్ఫీ ఇచ్చారు. ఏర్పాడు మండలం ఇసుక తాగేలివద్ద మహిళలతో మాట్లాడారు. అనంతరం ఏర్పేడు చేరుకున్న యాత్రకు కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు.ఎద్దుల చెరువు వద్ద సీఎం జగన్ సమక్షంలో టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి వైసీపీలో చేరారు. ఆయనతో పాటు అనుచరులు, టీడీపీ కార్యకర్తలు వైసీపీ కండువా కప్పుకున్నారు. 2019లో నెల్లూరుజిల్లా కావలి నుంచి టీడీపీ తరపున పోటీ చేశారు విష్ణువర్ధన్‌రెడ్డి. పనగల్లు మీదుగా శ్రీకాళహస్తి బైపాస్‌కు వైసీపీ శ్రేణులు భారీ స్వాగతం పలికాయి. మండుటెండలోనూ శ్రీకాళహస్తిలో రోడ్డుకిరువైపులా బస్సుయాత్రలో సీఎం జగన్‌కు మహిళలు ఘనస్వాగతం పలికారు.చిన్న సింగమల సమీపంలో లారీ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లతో ముఖముఖిలో పాల్గొన్నారు జగన్. ఓ టిప్పర్ డ్రైవర్‌కు సీటు ఇస్తే చంద్రబాబు అవహేళన చేస్తున్నారని..టిప్పర్ డ్రైవర్‌ను చట్ట సభలో కూర్చోబెడితే తప్పా అని జగన్ ప్రశ్నించారు. గత ఐదేళ్లుగా ఆటో, ట్యాక్సీ, టిప్పర్ డ్రైవర్లకు అండగా ఉంటున్నామన్నారు. కోట్ల రూపాయాలు ఉన్నవారికే చంద్రబాబు టికెట్లు ఇచ్చారని ఆరోపించారు. సీఎంతో ముఖాముఖిలో తమ అంతరంగాన్ని, సమస్యలను వివరించారు డ్రైవర్లు.ఆటో డ్రైవర్లతో ముఖాముఖి అనంతరం చావలి చేరుకున్నారు సీఎం వైఎస్ జగన్. చావలిలో జగన్ బస్సుయాత్రకు ఘన స్వాగతం లభించింది. చావలిలో భోజన విరామం అనంతరం బయల్దేరిన మేమంతా సిద్ధం బస్సుయాత్రకు చిల్లకూరులో ఆత్మీయ స్వాగతం లభించింది. పూలవర్షం, గజమాలతో స్థానికులు జగన్‌కు ఘన స్వాగతం చెప్పారు. సాయంత్రం బస్సుయాత్ర నాయుడపేట చేరుకుంది. నాయుడుపేటలోని చెన్నై జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో జగన్ పాల్గొని ప్రసంగించారు.బహిరంగ సభ తర్వాత ఓజిలి క్రాస్, బుదనం, గూడూరు బైపాస్ , మనుబోలు, నెల్లూరు బైపాస్ మీదుగా చింతరెడ్డి పాలెం చేరుకున్నారు జగన్. చింతరెడ్డి పాలెంలో రాత్రి బస చేస్తారు.

## క్యాన్సర్ థెరపీని ప్రారంభించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న తీవ్రమైన వ్యాధుల్లో క్యాన్సర్ ఒకటి. ఏటా క్యాన్సర్ ముప్పు పెరుగుతున్నది. దాంతో మరణాలు సైతం భారీగానే నమోదవుతున్నాయి. కార్యక్రమంలో ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే, సకాలంలో క్యాన్సర్‌ను గుర్తించి చికిత్స అందించకపోవడమే మరణాలకు ప్రధాన కారణమని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. దేశంలోనూ క్యాన్సర్ ముప్పు పెరుగుతున్నది. భారత్‌లోనూ చాలామందిలో క్యాన్స్ చివరి స్టేజ్‌లోనే నిర్ధారణ అవుతున్నది. ఈ క్రమంలో రోగులకు చికిత్స చేసి ప్రాణాలను కాపాడడం కష్టంగా మారుతున్నది. అయితే, బాంబే ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) సరికొత్త చికిత్స విధానాన్ని పరిచయం చేసింది. క్యాన్సర్ చికిత్స కోసం దేశీయంగా కార్ టీ సెల్ థెరపీని తీసుకురాగా.. పోవైలో ఏర్పాటు కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించారు. ఐఐటీ బాంబే, టాటా మెమోరియల్ సెంటర్ అభివృద్ధి చేసిన ఈ జన్యు ఆధారిత చికిత్స విధానం పలు రకాల క్యాన్సర్‌లను నయం చేయడంలో సహాయపడనున్నది.ది లాన్సెట్ రీజినల్ హెల్త్ సౌత్ ఈస్ట్ ఏషియా జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం.. 2019లో భారత్‌లో దాదాపు 12లక్షల కొత్త క్యాన్స్ కేసులుండగా.. 9.3లక్షల మరణాలు రికార్డయ్యాయి. కార్ టీ సెల్ థెరపీ క్యాన్సర్ చికిత్సలో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆరోగ్య నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నెక్స్ కార్19 కార్ టీ సెల్ థెరపీని భారత్ తొలి కార్ట్ టీ సెల్ థెరపీ కాగా.. ఇది చికిత్స ఖర్చును గణనీయంగా తగ్గిస్తుందని పేర్కొంటున్నారు. ఈ కొత్త థెరపీ సహాయంతో క్యాన్సర్ చికిత్స మరింత సులభతరం అవుతుందని నిపుణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# హైలైట్స్

## మండుతున్న ఎండలు.. విద్యుత్‌కు పెరుగుతున్న డిమాండ్



వాస్తవ తెలంగాణ న్యూస్ : మండుతున్న ఎండలతో విద్యుత్ వినియోగం అమాంతం పెరిగింది. మే నెలలో ఉండాల్సిన విద్యుత్ వినియోగం మార్చిలోనే రికార్డు స్థాయిలో నమోదైంది. రెండు రోజుల కిత్రం 81,78 మిలియన్ యూనిట్లుగా విద్యుత్ వినియోగం నమోదు కావడం రికార్డు అని అధికారులు పేర్కొంటున్నారు. మార్చి-ఏప్రిల్‌లోనే ఇలా ఉంటే మే నాటికి మరింత డిమాండ్ పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీఎస్ఎస్‌పీడీసీఎల్) వేసవి కార్యాచరణ పేరుతో ముందుగానే అవసరమైన విద్యుత్ యంత్ర సామగ్రిని సిద్ధం చేసుకొంది. వినియోగం పెరుగుతుండటంతో ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఫ్యూజులు పడిపోతున్నాయి. కొన్ని చోట్ల ఎండ వేడి ఒకవైపు, వత్తిడి మరోవైపు ఉండటంతో పేలిపోతున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. రెండు రోజుల క్రితం రాజేంద్రనగర్ సర్కిల్ శివరాంపల్లిలోని 220కేవీ సబ్ స్టేషన్‌లో రాత్రి 10 గంటల సమ-

## ఎనిమిది నెలల్లో 32లక్షల మలేరియా కేసులు..!



### అప్రమత్తం చేసిన డబల్యు హెచ్ వో

దోమలతో సంక్రమించే వ్యాధులతో ఏటా లక్షలాది మంది జనం ప్రాణాలు కోల్పోతున్నారు. ఇటీవల కాలంలో ఆఫ్రికన్ దేశాల్లో మలేరియా కేసులు వేగంగా పెరుగుతున్నాయని పలు నివేదికలు పేర్కొంటున్నాయి. గత కొద్ది నెలల్లో ఇథియోపియాలో మలేరియాతో మరణాల సంఖ్య భారీగా పెరిగింది. కేవలం ఎనిమిది నెలల్లో 32లక్షలకుపైగా కేసులు నమోదయ్యాయి. తూర్పు ఆఫ్రికా దేశంలోని వివిధ ప్రాంతాల్లో మలేరియా వేగంగా వ్యాప్తి చెందుతుందని స్థానిక ఆరోగ్య మంత్రిత్వ శాఖ హెచ్చరించింది. మలేరియా నివారణకు ప్రయత్నించించాలని సూచించింది. ఇక్కడ ప్రతివారం 70వేల వరకు కేసులు రికార్డవుతున్నాయి.వర్షాకాలం మరింత వ్యాప్తిని పెరిగే అవకాశం ఉందని, తీవ్ర సంక్షోభానికి దారి తీసే అవకాశం ఉందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇథియోపియాలో మలేరియా సంబంధిత మరణాల సంఖ్య జనవరిలో 611 ఉండగా.. ఫిబ్రవరి వరకు 764కి పెరిగిందని యూఎన్ కార్యాలయం పేర్కొంది. నివేదికల ప్రకారం ఇథియోపియానే కాకుండా కెన్యాతో పాటు ఇతర దేశాల్లో కేసులు పెరుగుతున్నట్లుగా నివేదికలు పేర్కొన్నారు. ఇక్కడ సైతం కొద్దినెలలుగా మరణాలు, కేసులు వేగంగా పెరిగాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ అధికారులు అనేక ఆఫ్రికల్ దేశాల్లో మలేరియా ముప్పుపై హెచ్చరికలు జారీ చేశారు. మలేరియా మరణాలు తగ్గించేందుకు చర్యలు తక్షణ చర్యలు తీసుకునేందుకు కట్టుబడి ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా మలేరియా మరణాల్లో 95శాతం ఆఫ్రికన్ దేశాల్లో నమోదవుతున్నాయి.మలేరియా సోకిన దోమల ద్వారా మనుషులకు సోకుతుండగా కొన్ని పరిస్థితుల్లో ప్రాణాంతకంగా మారుతుంది. ఈ ఇన్ఫెక్షన్ ఓ వ్యక్తి నుంచి మరో వ్యక్తికి వ్యాపించకపోయినా పరాన్నజీవితో సోకుతుంది. మలేరియా కేసులు శరవేగంగా పెరుగుతున్న ప్రాంతాల్లో దోమలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. మలేరియా నివారణకు ప్రభావిత ప్రాంతాల్లో టీకాలు వేయాలని నిపుణులు సూచిస్తున్నారు. తాజాగా శాస్త్రవేత్తల బృందం కొత్త వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసింది. దాంతో మంచి ఫలితాలు కనిపించింది. దశాబ్దాల తర్వాత పరిశోధన, ట్రయల్స్ తర్వాత మలేరియా నివారణకు కొత్త వ్యాక్సిన్ (ఆర్‌టీఎస్ ఎస్ వ్యాక్సిన్) అందుబాటులోకి వచ్చింది.మలేరియా నివారణలో ప్రభావవంతంగా పని చేస్తుందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. కామెరూన్ లాంటి దేశాల్లో జనవరి నుంచి బాలింతలకు, ఐదేళ్లలోపు పిల్లలకు వ్యాక్సిన్లు వేస్తున్నారు. మలేరియాను నివారించడంలో ఈ వ్యాక్సిన్ చాలా ప్రభావవంతంగా ఉందని అధ్యయనాల్లో తేలింది. మలేరియా నివారణ దిశలో ఇది గొప్ప విజయాన్ని సాధించగలదని పరిశోధకులు పేర్కొన్నారు. అంతకు ముందు ప్రపంచ ఆరోగ్య సంస్థ డిసెంబర్‌లో %=%21 వ్యాక్సిన్‌ను ఆమోదించింది. ఈ వ్యాక్సిన్‌ను ఇప్పటికే కొన్ని ఆఫ్రికా దేశాల్లో ఉపయోగిస్తున్నారు. టీకాలు వేయడంతో ఆపటు మలేరియా

# ఎంవీ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్యార్థి కి ఆర్థిక చేయూత



ఉప్పల్, ఏప్రిల్ 4 ( వాస్తవ తెలంగాణ ): ఎంవీ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మార్నేని ఫనీందర్ ప్రతిభావంతుడైన తనుష్ అనే విద్యార్థి కీ ట్రస్ట్ ద్వారా విద్యార్థి చదువు కోసం పదివేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఫణిందర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్నో ప్రభుత్వ పథకాల తీసుకొచ్చే బదులు మధ్యతరగతి దిగువ మధ్యతరగతి పేద వారికి ప్రతి ఒకరికి ఉచిత విద్య ఉచిత వైద్యం అనే రెండు పథకాలు ప్రవేశ పెడితే మధ్యతరగతి విద్యార్థులు చదువుకునే అవకాశం లభిస్తుందని పేర్కొన్నా రు. ప్రభుత్వాలు ఎన్ని గ్యారెంటీలు ఇచ్చిన లాభం లేకుండా పోతుందన్నారు. ఏ ప్రభుత్వాలైన విద్యా వైద్య రంగానికి బడ్జెట్లో అధిక కేటాయింపులు జరిగినప్పుడే మధ్యతరగతి ప్రజలు ఉచిత విద్య వైద్యానికి చేరువవుతారన్నారు.

# తెదేపా మద్దతు కోరిన కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్, ఏప్రిల్ 4( వాస్తవ తెలంగాణ ): మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి అన్ని వర్గాల మద్దతు కోరుతున్నారు. రాజకీయాలకు అతీతంగా అందరినీ కలుస్తూ విజయ-ంమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.అందులో భాగంగా మల్కాజిగిరి పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కందికంటి అశోక్ కుమార్ గౌడ్ ను అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కలిసి మద్దతు కోరారు. ఈ కార్యక్రమం లో రఘుపతి రెడ్డి ,తెల్కల మోహన్ రెడ్డి పాల్గొన్నారు.



# ఏక్ మినార్ మసీదులో ఘనంగా ఇఫ్తార్ విందు





**-హాజరైన ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ,పరమేశ్వర్ రెడ్డి, మైనంపల్లి హనుమంతరావు ,ఎమ్మెల్యే రోహిత్**

ఉప్పల్, ఏప్రిల్ 4( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ లోని ఏక్ మినార్ మసీదులో ఇఫ్తార్ విందు ఘనంగా జరిగింది. సంప్రదాయ పద్ధతిలో జరిగిన విందుకు మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, మల్కాజిగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మైనంపల్లి హనుమంతరావు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ హాజరయ్యారు.

# మోడీతోనే దేశానికి వెలుగులు!

## మల్కాజ్‌గిరి బిజెపి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్





**-మల్కాజిగిరి లో బిజేపి గెలిస్తే పుష్కలంగా నిధులు**
**-దేశం, రాష్ట్రం సుభిక్షంగా వుండాలంటే బిజేపి గెలవాలి**
**-అబద్ధాలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది**
**-రేవంత్ రెడ్డి ప్రభుత్వం మూడు నెలల్లోనే విఫలమైంది.**
**-కాంగ్రెస్ కు ఓటు అడిగే నైతికతే లేదు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్**

**ఉప్పల్, ఏప్రిల్ 4( వాస్తవ తెలంగాణ ):** దేశ ఉజ్వలమైన భవిష్యత్తు బిజేపి పార్టీతోనే సాధ్యమౌతుందని, ప్రధాని నరేంద్ర మోడీ వల్లనే దేశంలో వెలుగులు నిండాయని మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం బిజేపి అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. బుధవారం రాత్రి ప్రచారంలో భాగంగా ఉప్పల్ నియోజకవర్గం, చిల్కానగర్ డివిజన్లోని పిస్తా హౌజ్ నుండి చిలకానగర్ వివేకానందనంద చౌరస్తా వరకు పదివేల మందితో భారీ "రోడ్-షో" నిర్వహించారు. రోడ్ షోలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ రోడ్ షోకు ప్రజలు వేలాదిగా తరలివచ్చారు. తన ప్రచారంలో పాల్గొన్న ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ ఉప్పల్ నుంచి చిలకానగర్ చౌరస్తా వరకు ప్రజలకు అభివాదం చేస్తూ ఈటెల రాజేందర్ ముందుకు సాగారు. చిలకానగర్ చౌరస్తాలో అశేష జనవాహినని ఉద్దేశించి ఈటెల రాజేందర్ మాట్లాడారు. దేశం, రాష్ట్రం సుభిక్షంగా వుండాలంటే కేంద్రంలో మూడోసారి బిజేపి అధికారంలోకి రావాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశం ఎంతో ముందుకు వెళ్తోందని, అన్ని రంగాలలో పురోగమిస్తోందన్నారు. దేశమంతా నరేంద్ర మోడీ ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రి కావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని అన్నాడు. మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలు తనను మంచి మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. దేశంలో కాంగ్రెస్ కు భవిష్యత్తు లేదని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యే అవకాశమే లేదన్నారు. అలాంటి కాంగ్రెస్ పార్టీకి పొరపాటున తెలంగాణలో ఓటేస్తే చేజేతులా మనమే అభివృద్ధిని చెడగొట్టుకున్నటౌ ్లతుందన్నారు. ఇప్పటికే తెలంగాణ ప్రజలకు మాయ మాటలు చెప్పి, అలవి కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ గెలిచిందని ఈటెల విమర్శించారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు మర్చిపోయాడని, మూడు నెలల్లోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందన్నారు. రేవంత్ రెడ్డికి కేంద్రం నుంచి నిధులు తెచ్చే పరిస్థితి వుండదని అన్నారు. తెలంగాణలో పార్లమెంటు సీట్లు బిజేపి గెలిస్తే పెద్ద ఎత్తున కేంద్ర నిధులు తేవడానికి, తెలంగాణ ను అభివృద్ధి చేయడానికి అవకాశం వుంటుందన్నారు. మల్కాజిగిరి ప్రజలు తనను గెలిపించాలని, కేంద్రం నుంచి ఇతోధికంగా నిధులు తెలంగాణ తెలంగాణలనే నెంబరు వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. అంతే కాకుండా నేరుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని కలిసి తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాజెక్టులకు నిధులు తెస్తానని అన్నారు. తెలంగాణలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఇండ్లు తెప్పిస్తానన్నారు. యువత ఉపాధి కోసం కృషి చేస్తానని ఈటెల రాజేందర్ చెప్పారు. అనంతరం ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి మల్కాజిగిరిలో ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. గత ఎన్నికలలో రేవంత్ రెడ్డి ని ప్రజలు గెలిపిస్తే ఒక్క నాడు నియోజకవర్గానికి వచ్చింది లేదు. కేంద్రం నుంచి నిధులు తెచ్చింది లేరు. రూపాయి పని చేసింది లేదు. కరోనా కాలంలో ప్రజల వద్దకు వచ్చింది లేదు. కాంగ్రెస్ తరుపున సాయం చేసింది లేదు. ఒక్కరికి కూడా రేవంత్ రెడ్డి వైద్య సదుపాయం కల్పించింది లేదు. పేదలను ఆదుకున్నది లేదు. వరదలొచ్చినప్పు కనీసం ప్రజలను పట్టించుకున్నది లేదు. ప్రజలను పరామర్శించింది. కరోనా కాలంలోనైనా, కరువు కాలంలోనైనా, వదరలొచ్చినా ప్రజలకు అండగా నిలిచింది బిజేపి పార్టీయేనని ప్రభాకర్ అన్నారు. అందువల్ల నిత్యం ప్రజల్లో వుండే, ప్రజలకు అందుబాటులో వుండే, ప్రజాసేవకే అంకితమైన ఈటెల రాజేందర్ ను గెలిపించాలని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ కోరారు. మళ్ళీ



కేంద్రంలో కాషాయ జెండా ఎగరాలి, దేశం వికసించాలి, కమలం దళం బలపడాలి, మోడీ మూడోసారి ప్రధానమంత్రి కావాలని ఆకాంక్షించారు. ఈటెల రాజేందర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు, ఉప్పల్ నియోజకవర్గం బిజెపి కన్వీనర్ దేవసాని బాలచందర్, చిల్కానగర్ డివిజన్ అధ్యక్షుడు గోనె శ్రీకాంత్ ముదిరాజ్, బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి, వివిధ డివిజన్ల అధ్యక్షులు, మోర్చా నాయకులు, అత్యధికంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న పేషెంట్ ని పరామర్శించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



నాచారం, ఏప్రిల్ 4 ( తెలుగుతేజం): నాచారం డివిజన్ లో అనారోగ్యంతో బాధపడుతూ ప్రసాద్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఎర్ర గుంట కి చెందిన అశోక్ తల్లి ని పరామర్శించి, మెరుగైన వైద్యం అందించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి డాక్టర్లకు సూచించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ స్వచ్ఛ ఆటోలకు చెత్త వేయాలి





**-హెల్త్ అండ్, శానిటేషన్ హెచ్ డి ఓ చందన చౌహాన్**

**చిలుకా నగర్, ఏప్రిల్ 4 ( వాస్తవ తెలంగాణ ):** ప్రతి ఒక్కరూ చెత్తను సత్య ఆటోలకు అందజేయాలని హెల్త్ అండ్ శానిటేషన్ హెచ్ డి ఓ చందన చౌహాన్ సూచించారు. జిహెచ్ఎం ఉప్పల్ పారిశుద్ధ్య అధికారులు ఆదర్శనగర్ , బీరప్ప గడ్డ ఏరియాలో ఇంటింటి చెత్త సేకరణ విషయంలో బాధ్యతగా ఏ ఇంటివారు విధిగా రోజు స్వచ్ఛ ఆటో వారికి తమ ఇంటి నుండి చెత్తను అందిస్తున్న వారిని గుర్తించి వారి పిల్లలకు పిస్తా హౌస్ వారి హలీం కూపన్ అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భావిభారత పౌరులని ,స్వచ్ఛత పైన వారి పిల్లలకు ఉన్న అవగాహన తెలుసుకొని వారిని ప్రోత్సహిస్తూ పిల్లలు భావిభారత పౌరులు కావున మన పరిసరాల పరిశుభ్రత పై అట్టి విషయమై తల్లిదండ్రులకు బంధువులకు స్నేహితులకు కూడా స్వచ్ఛత గురించి తెలియజేస్తూ భారత పౌరులుగా వారి బాధ్యతను అందరికీ తెలియజేస్తూ ఈ సందర్భంలో తెలియజేస్తూ ప్రోత్సాహకంగా పిస్తా హౌస్ కూపన్ వారికి అందజేశారు. మన వీధి , మన పట్టణ పారిశుద్ధ్య మనందరి బాధ్యత అని నేటి బాలలే రేపటి పౌరులు అని వారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అండ్ శానిటేషన్ . హెచ్. ఓ. డి . చందనా చౌహన్ డిప్యూటీ ఇంజనీర్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ సుదర్శన్ శానిటరీ సూపర్వైజర్ , ఎస్ ఎఫ్ ఏ శ్రీరాములు , స్వచ్ఛ ఆటో డ్రైవర్, పారిశుద్ధ్య సిబ్బంది సిబ్బంది పాల్గొన్నారు.

# సల్ల మౌలాలి కి వి ఎస్ యూనివర్సిటీ డాక్టర్ ప్రధానం చేశారు.





నెల్లూరు, వాస్తవ తెలంగాణ : నెల్లూరు జిల్లా సంతపేట కు చెందిన సల్ల శ్రీనివాసులు, సల్ల సరోజనమ్మ దంపతుల కుమారుడైన సల్ల మౌలాలి కి వి ఎస్ యూనివర్సిటీ డాక్టర్ ప్రధానం చేసింది. విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం లో డిపార్టమెంట్ ఆఫ్ సోషల్ వర్క్ నందు పరిశోదన విద్యార్థి అయిన సల్లా మౌలాలికి డాక్టరేట్ ప్రదానం చేయడం జరిగినది. డాక్టర్ ఆర్.మదుమతి, అసిస్టెంట్ ప్రొఫెసర్ గారి పర్యవేక్షణలో "కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ ఇంటర్ వెన్షన్స్ టువర్డ్స్ ప్రాజెక్ట్ అఫెక్టేడ్ పీపుల్ – ఏ స్టడీ ఇన్ నెల్లూరు డిస్ట్రిక్ట్ " అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జి యం సుందరవల్లి చేతులమీదుగా డాక్టర్ ప్రధానంచేసారు. ఈయన చేసిన పరిశోధన పలు జాతీయ, అంతర్జాతీయ పబ్లికేషన్స్ లలో ప్రచురితం కాబడినది నెల్లూరు జిల్లాలో కృష్ణపట్నం పోర్టు, మరియు సెంబ్కేర్ప్ కంపెనీ పరిసర ప్రాంతాల్లో ఉన్న గ్రామీణ ప్రజలక విద్య, వైద్యం, స్కిల్ డెవలపమెంటు, వాతావరణం ఇన్ఫార్ స్ట్రక్చర్, సి ఎస్ ఆర్ ఫండ్, మెదలగు అంశాలపై పరిశోదన చేసి కంపెనీ ప్రతినిదులకు మరియు గవర్నమెంట్ ప్రతినిదులకు ఈ అంశాల పై పలు సూచనలు, సలహాలు చేసి గ్రామీణ ప్రజలకు మె-రుగైన సేవలు అందేవిధంగా సూచించారు.ఈ సందర్భంగా సల్లా మౌలాలికి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్యా పి రామచంద్ర రెడ్డి, ఆర్.యన్.డి డీన్ ఆచార్య సుజా ఎస్ నాయర్ సోషల్ వర్క్ విభాగ డాక్టర్ ఆర్ మధుమతి, డాక్టర్ కె సునీత, సహాయక పరిక్షల నియంత్రణ అధికారి కే.వి.ఎల్ శ్రీ కన్య రావు మరియు పరిశోదన విద్యార్థులు అభినందించారు.

# వైసీపీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలి పి. సి. అల్లూరురాజు





సీతారామపురం ఏప్రిల్ 04 వాస్తవ తెలంగాణ ప్రతినిధి: సీతారామపురం: ఫ్యాను గుర్తుకు ఓటు వేసి మరోసారి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుందామని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పి సి అల్లూరు రాజు ప్రజలను కోరారు. గురువారం సీతారామపురంలోని పంద్రంగి, నారాయణమ్మపేట గ్రామాలలో పర్యటించి వైఎస్ఆర్సిపి ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి లకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉంటేనే పేదలందరికీ సంక్షేమ పథకాలు నేరుగా ఇంటికే చేరుతాయన్నారు. వైసిపి పాలనపై ప్రజల్లో ఆదరణ చూసి ఓర్వలేక చంద్రబాబు నాయుడు వాలంటీర్ల ద్వారా ఇంటికి వచ్చి ఇచ్చే పింఛన్ పంపిణీనీ అడ్డుకున్నారని ఈ పరిస్థితుల వల్ల అవ్వా, తాతలు పింఛన్దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాబోయే ఎన్నికలలో ప్రతి పింఛన్దారుడు, పేదలు చంద్రబాబు నాయుడు కి మరోసారి బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కటారి శ్రీనివాసులు, రమణయ్య, భాష, సిద్దయ్య, జగన్ ,రూపేష్ తదితరులు పాల్గొన్నారు.





# 21 డివిజన్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం.

**ప్రతి గడపలో ఓటర్స్ ను కలుసుకుంటున్న ఆదాల హిమబిందు.**

నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):నియోజకవర్గం ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన ఏడాదికాలంలో రూ.150 కోట్లకు పైబడి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేసిన నాన్నగారు, నెల్లూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డిని రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ సమిష్టిగా గెలిపించుకుంటే వచ్చే ఐదు సంవత్సరాలలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంను రూ.1000 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేయడం జరుగుతుందని రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి కుమార్తె ఆదాల హిమబిందు నెల్లూరు ప్రజలను కోరారు. ఈ మేరకు ఆమె గురువారం రూరల్ నియోజకవర్గంలోని 21వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో ఆ డివిజన్ కార్పొరేటర్ మొయిల్లా గౌరీ, మండల జెసిఎస్ కన్వీనర్ మొయిల్లా సురేష్ రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి గెలుపుకు మద్దత్తుగా నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆదాల హిమబిందు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అభివృద్ధికి చిరునామాగా మారిన నాన్నగారిని శరవేగంతో అభివృద్ధి చెందుతున్న నెల్లూరు రూరల్ ప్రాంతానికి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే ఈ ప్రాంతం అటు పారిశ్రామికంగానూ, డెవలప్మెంట్ పరంగాను మరింత ఎక్కువ స్థాయిలో అభివృద్ధిలో అడుగులు ముందుకు వేసేందుకు అవకాశం ఉందని, ఆదిశగా నెల్లూరు రూరల్ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి వచ్చే ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకర్ రెడ్డిని, నెల్లూరు పార్లమెంటు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయ సాయిరెడ్డిని ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని



ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ప్రతి గడపలో ఓటర్లకు ఆదాల హిమబిందు క్షుణ్ణంగా వివరిస్తున్నారు. 21వ డివిజన్లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి మద్దత్తుగా నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి దిశ నిర్దేశంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఆయన కుమార్తె ఆదాల హిమబిందు స్థానిక వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు,మహిళలు అపూర్వ ఘన స్వాగతం అందించారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ మహిళా అధ్యక్షురాలు కాకుటూరు లక్ష్మీ సునంద, నగర పార్టీ ఉపాధ్యక్షులు వేలూరు శ్రీధర్ రెడ్డి, క్లస్టర్ -1 అధ్యక్షులు ముడియాల రామిరెడ్డి, పాశం వెంకటేష్, బి ప్రదీప్ కుమార్ రెడ్డి, సిహెచ్ మధు, స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జగన్ సిద్ధం సభపై సమీక్ష : విజయవంతం చేయాలన్న ఆదాల..



నెల్లూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ): ఈనెల 6వ తేదీ కావలి సమీపంలో జరిగే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సిద్ధం సభకు రూరల్ నియోజకవర్గం నుండి కార్యకర్తలు భారీ తరలిరావాలని వైసిపి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. సిఎం బస్సు యాత్ర, సిద్ధం సభ విజయవంతం చేసేందుకు ఆయన రూరల్ నియోజకవర్గ పరిధిలోని 26 డివిజన్లకు చెందిన కార్పొరేటర్లు, నేతలు, 18 గ్రామాలకు చెందిన నేతలతో గురువారం నెల్లూరులోని వారి నివాసంలో సమావేశమయ్యారు. డిసిసిబి మాజీ అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి, విజయడైరీ ఛైర్మెన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, మలిరెడ్డి కోటారెడ్డి తదితరులతో ఆదాల ప్రభాకర్ రెడ్డి చర్చించారు. జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేసేందుకు చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించి క్యాడర్ కు దిశా నిర్ధేశం చేశారు. ఈనెల 6వ తేదీనా కావలి సమీపంలో జరిగే సిద్ధం సభకు రూరల్ నుండి భారీగా కార్యకర్తలు, ప్రజలను తరలించాలని నేతలకు సూచించారు

# విజయసాయిరెడ్డి ప్రయత్న ఫలం

**వైసీపిలో చేరిన విష్ణువర్ధన్ రెడ్డి:**

నెల్లూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ): మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. తిరుపతిజిల్లా రేణిగుంట ఎద్దల చెరువు వద్ద ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసిన విష్ణువర్ధన్ రెడ్డి వైసీపి కండువా కప్పుకున్నారు. బస్సు యాత్రలో ఉన్న సిఎం జగన్%ూ% విష్ణువర్ధన్ రెడ్డికి కండువా కప్పి వైసీపిలోకి ఆహ్వానించారు. ఆ తర్వాత ఆయన్ను ఆలింగనం చేసుకుని పార్టీలో మంచి భవిష్యత్తు ఉంటుందని భరోసా ఇచ్చారు. తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పటికీ%ూ% ఆపార్టీకి దూరంగానే ఉంటున్న మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డిని ఇటీవల నెల్లూరు వైసీపి ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి కలిశారు. వైసీపిలోకి రావాలని ఆహ్వానించగా ఆయన అంగీకరించారు. వెంటనే టిడిపికి రాజీనామా చేశారు. ఇవాళ విజయసాయి రెడ్డి, కావలి ఎమ్మెల్యే అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, వైసీపి జిల్లా అధ్యక్షులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సిఎం జగన్ సమక్షంలో వైసీపిలో చేరారు. విష్ణువర్ధన్



రెడ్డి రాకతో కావలిలో వైసీపి బలం రెట్టింపు అయిందని ఈ సందర్భంగా విజయసాయి రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు

# ఆత్మకూరుకు ఆనం కుటుంబానికి ఆత్మీయ సంబంధం.



**ఆత్మకూరు అభివృద్ధి చెందాలంటే ఆనం కుటుంబానికి సాధ్యం.**
**బిజెపి ఆత్మీయ సమావేశంలో మాజీ మంత్రి ఆనం వెల్లడి..**

ఆత్మకూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే అది ఆనం కుటుంబానికి సాధ్యమని ఆత్మకూర్ ఉమ్మడి పార్టీల మాజీ మంత్రివర్యులు ఆనం రామనారెడ్డి బిజెపి ఆత్మీయ సమావేశంలో ఆనం కుటుంబం 1983 నుండి వారి పూర్వీకుల తరం ఆనం వెంకట్ రెడ్డి ఆత్మకూరు నియోజకవర్గం ప్రగతి పదములో అభివృద్ధి చేసి ముందుకు నడిపించారని ఆయన పేర్కొన్నారు ఆనాడు ఆత్మకూరు ప్రాంతానికి త్రాగునీరు అందించిన ఘనత ఆనం వెంకటరెడ్డి దే నని తెలియజేశారు క్రమని ఆత్మకూరు గ్రామం గ్రామంగా పంచాయతీగా ఈనాడు మున్సిపాలిటీగా విస్తరించటంతో ప్రజలు తాగునీటికి పలు కష్టాలు పడుతున్నటువంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి తాము శాసనసభ్యుడుగా మంత్రిగా పని చేసినప్పుడు సోమశిల నుండి తాగునీరు సాగునీరు ఆత్మకూరు మున్సిపాలిటీకి ఇరువైపుల రహదారులు విద్య వైద్య పరంగా భవనాలు ఆధునిక వైద్యం కోసం జిల్లా ఆసుపత్రికి దీటుగా అన్ని పరికరాలతో వంద పడకల వైద్యశాల నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాలు సైతం కళాశాలలో వైద్యశాలలు పాలిటెక్నిక్ కళాశాలలు పేద బడుగు బలహీన వర్గాల బంజారా భూములకు ఇందిరా జల ప్రభద్వారా సాగునీటి బోర్లు విద్యుత్ సోలార్లు అందించానని గుర్తు చేశారు ఎన్నో పేద కుటుంబాలకు అనేక సేవలందించి నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపించానని తెలిపారు ఆనాడు జరిగిన అభివృద్ధి తప్ప ఈ పదేళ్ల కాలంలో ఏమి అభివృద్ధి జరిగిందో బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు ఉమ్మడి కాంగ్రెస్ పాలనలో విద్య వైద్యం రహదారులు నడికుడి శ్రీకాళహస్తి రైలు మార్గం గురించి కొంత ఆలోచన చేసామని ఈనాడు ఆత్మకూరు నియోజకవర్గం మీదుగా మూడు నేషనల్ హైవేలు మంజూరు కాగా రెండు హైవేలు పూర్తయి ఒక హైవే మార్గం భూ సర్వే లు సిద్ధమై నిర్మాణానికి సిద్ధంగా ఉందని వెల్లడించారు ఆనాడు అభివృద్ధి కోసం ఆలోచన చెచమే తప్ప మరల ఆత్మకూరు నుండి పోటీ చేస్తామని అనుకోలేదు అన్నారు ఈనాడు దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి ఈనాటి ముఖ్యమంత్రి తెలియకుండా ఒక ప్లైవుడ్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తే తమకు తెలియకుండా ఎలా ఏర్పాటు చేస్తారని ప్రభుత్వ నిధులు 18 కోట్లతో ప్రారంభించిన ప్లైవుడ్ ఫ్యాక్టరీని తమ సొంత జిల్లా బద్వేలు తరలించడం జరిగిందని ఎంత కక్షపూరిత విధానము ప్రజలు గమనించాలని గుర్తు చేశారు ఏ తప్పు చేయకుండా ఏమి దోచుకోకుండా 16 మాసాలు జైలుకు వెళ్లారు బహంగా జనాలకు చెప్పాలని సవాల్ 37 సంవత్సరాలు శాసనసభ్యులుగా 17 సంవత్సరాలు మంత్రిగా ఏ ప్రయోజనం ఆశించకుండా ప్రజలకు సేవ చేసానే తప్ప నేను ఏనాడు జైలుకు వెళ్లిన దాఖలాలు లేవని అలాగే నిరారంబరుడు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కూడా ఒక నిబద్ధత కలిగిన వ్యక్తిని తెలిపారు వేమిరెడ్డిని ఎదుర్కొనే సత్తా లేకనే నాలుగు సంవత్సరాలు రాజ్యసభ పదవీకాలం ఉండగా విజయ్ సాయి రెడ్డి నీకు ఎంపీ అభ్యర్థిగా రంగంలోకి దింపి ఈనాడు ఆయన్ని మోటర్ బైక్ తిప్పుతున్నాడని ఎద్దేవా చేశారు విజయ్ సాయి రెడ్డి అందరికీ మిత్రుడు తప్ప శాసనసభ కి లోకసభ కి మిత్రుడైనని అయినంత మాత్రాన జైలు మిత్రులుము కాదని పేర్కొన్నారు ఏ వన్. ఏ టు రోడ్లు వేయకుండానే దోసుకున్న వాళ్ళు కావాల్నా ఈనాడు మూడు పార్టీల ఉమ్మడి అభ్యర్థుల మైన శాసనసభ పార్లమెంటు అభ్యర్థులు కావాలా ప్రజలు ఆలోచించుకోవాలన్నారు ఆత్మకూరు నియోజకవర్గం లోనికి ప్రతి ప్రతి సెంటు పొలానికి నీరు అందించి భూములను సస్యశ్యామలం చేస్తానని హామీ ఇచ్చారు.ఆత్మకూరుకు ఆనంఒక వరం. ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి. ఆత్మకూరు నియోజకవర్గం ఆనం కుటుంబానికి ఒక ప్రత్యేకమైన ఆత్మీయ సంబంధం ఉందని ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఆత్మకూరు నియోజకవర్గానికి ఆనం ఒక వరమని పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు ఉమ్మడి పార్టీలు బలపరిచిన అభ్యర్థిగా ఇప్పుడు ఆత్మకూరు నియోజకవర్గం లో శాసనసభ అభ్యర్థిగా ఆనం రామ నారాయణరెడ్డిని పార్లమెంట్ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపిస్తే ఆత్మకూరు ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తామని పేర్కొన్నారు ప్రస్తుతం ఆత్మకూర్ నియోజకవర్గంలో పరిశ్రమలు లేకనే గ్రామ గ్రామాల్లో చదువుకున్న యువత విదేశాలకు వెళ్లి వలస జీవితాలు గడుపుతున్నారని తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పరిశ్రమలు స్థాపించి నీ కళ్ళ ముందరే నీ బిడ్డల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తామని తెలియజేశారు మూడు పార్టీల కూటమి కలవడం ఒక అదృష్టమని ఎన్డీఏ అధికారంలోకి మన కలలన్నీ నెరవేరుతాయని ఉద్ఘటించారు క్రమశిక్షణకు మారుపేరైనటువంటి బిజెపి నిజాయితీకి మారుపేరు జనసేన అభివృద్ధికి అంబాసిడర్



చంద్రబాబు ఇరువురి అభ్యర్థులను ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని వెల్లడించారు ఈ కార్యక్రమంలో బిజెపి తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# జనంలోకి జననేత ప్రచారానికి శ్రీకారం చుట్టిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.

నెల్లూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):అధికారంలో ఉన్నా. ప్రతిపక్షంలో ఉన్నా. తాను ప్రజా పక్షమే అంటూ నిత్యం ప్రజలతోనే ఉండే నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. నెల్లూరు రూరల్ నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న కోటంరెడ్డి గురువారం నీలగిరి సంఘం నుండి ప్రచారాన్ని మొదలు పెట్టారు. తొలి రోజు ప్రచార కార్యక్రమంలో నీలగిరి సంఘం ప్రజలు మొత్తం పాల్గొన్నారు. ప్రచానికి అక్కడకు చేరుకున్న కోటంరెడ్డికి ప్రజలు హారతులతో స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లిన కోటంరెడ్డి కర పత్రాలను పంపిణీ చేస్తూ ఎమ్మెల్యేగా మరో సారి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తు బాగుండాలంటే తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని సూచించారు. ప్రచారంలో భాగంగా కోటంరెడ్డి మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలు, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి మధ్య తరగతి ప్రజలను పీల్చి పిప్పి చేసిన అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు. పెన్షన్ల పంపిణీ విషయంలో కూడా వైసీపి శవ రాజకీయాలు చేస్తుందని, రాష్ట్ర ప్రజలంతా ఈ విషయాన్ని గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసిన చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, తెలుగుదేశం పార్టీ





అధికారంలోకి రాగానే నెలకు 4వేల రూపాయల పెన్షన్ ను నేరుగా ఇంటికి పంపిణీ చేయనున్నట్లు కోటంరెడ్డి తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని

# మొదటి విడత ర్యాండమై జెషన్ కార్యక్రమాన్ని నిర్వహించిన కలెక్టర్.



నెల్లూరు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):జిల్లాలో పోలింగ్ నిర్వహ ణకు 14వేల945పోలింగ్ సిబ్బందిని కేటాయించామని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ తెలిపారు.గురువారం స్థానిక కలెక్టరేట్ లోని శంకరన్ హాల్ లో ఎన్నికల పోలింగ్ అధికారులను కేటాయించడానికి మొదటి విడత ర్యాండమై జెషన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడాని కి2వేల 470 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ నిర్వహించడానికి 14 వేల 945 మంది సిబ్బందిని కేటాయించగా వీరిలో2వేల900 మంది పోలింగ్ అధికారులు, 2వేల914 మంది అసిస్టెంట్ పోలింగ్ అధికారులు, 9వేల131 మంది ఇతర పోలింగ్ అధికారులను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించా మన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. లవన్న, ముఖ్య ప్రణాళిక అధికారి ఎస్. రాజు, జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు జిల్లా ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు ఎస్పీగా ఆరిఫ్ హాఫీజ్ : ఎన్నికల సంఘం నియామకం.

నెల్లూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ): నెల్లూరు ఎస్పీగా ఆరిఫ్ హాఫీజ్ ను నియమిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇవాళ రాత్రి 8 గంటల కల్లా బాధ్యతలు చేపట్టాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. రాష్ట్రంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకొచ్చిన తర్వాత శాంతి భద్రతల పర్యవేక్షణ, తదితర అంశాల్లో వైఫల్యం చెందారంటూ రెండు రోజుల క్రితం కేంద్ర ఎన్నికల కమీషన్ ముగ్గురు ఐఏఎస్ లు, ఆరు మంది ఐపిఎస్ అధికారులను బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఇందులో నెల్లూరు ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి కూడా ఉన్నారు. ఆయనతో పాటూ గుంటూరు రేంజ్ ఐజి పాల్ రాజు కూడా ఉన్నారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం పూర్తయ్యే వరకూ వీరికి ఎలాంటి పోస్టింగులు ఇవ్వరాదంటూ ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు చేసింది. ఈ నేపధ్యంలో బదిలీలతో ఖాళీ అయిన పోస్టులను కేంద్ర ఎన్నికల సంఘం ఇవాళ భర్తీ చేసింది. ఇందులో భాగంగా గుంటూరు



రేంజ్ ఐజిగా సర్వశ్రేష్ఠ త్రిపాటిని, నెల్లూరు ఎస్పీగా ఆరిఫ్ హాఫీజ్ ను నియమిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. గురువారం రాత్రి 8 గంటల కల్లా వీరు బాధ్యతలు స్వీకరించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.

# మన్నేటి వెంకటరెడ్డి సన్మానిస్తున్న తెలుగు యువత



**పార్టీ బలోపేతానికి యువత కృషి అవసరం:**

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ఉదయగిరి తెలుగుదేశం పార్టీ యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని,తెలుగుదేశం పార్టీ బలోపేతానికి యువత కృషి చాలా అవసరమని ఉదయగిరిమాజీ ఏఎంసీ చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని గంగిరెడ్డిపల్లి గ్రామం మన్నేటి నివాసంలో జి. చెరువుపల్లి, సంజీవ రాజు పల్లి గ్రామానికి చెందిన యువత గురువారంమన్నేటిని కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మన్నేటి మాట్లాడుతూ యువతను అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిని చేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ యువతకు అధిక ప్రాధాన్యం వస్తుందని ఆయన తెలియజేశారు. ఉదయగిరి బరిలో కూటమి అభ్యర్థిగా నిలబడ్డా కాకర్ల సురేష్ ను, పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లను గెలిపించుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. మన్నేటి వెంకటరెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై గ్రామాలలోని యువత త్వరలోనే టిడిపి పార్టీలో చేరతామని ఆయనకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకుడు కప్పా సత్యనారాయణరాజు,సాయి కృష్ణంరాజు, మనోజ్,సింహాద్రి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# 20 కుటుంబాలు టిడిపి నుంచి వైసీపీలో చేరిక



చేజర్ల (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ) :చేజర్ల మండలం తూర్పు కంభంపాడు గ్రామ అరుంధతి వాడకు చెందిన 20 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం చేజర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మరియు చేజర్ల మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తూమాటి విజయభాస్కర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. అందరికీ కండువాలు వేసి సాదరంగా పార్టీ లోనికి విజయభాస్కర్ ఆహ్వానించారు. పేదల పక్షాన నిలబడుతున్న వైఎస్సార్సీపీకి అండగా ఉండి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా విక్రమ్ రెడ్డిని ఎమ్మెల్యేగా చేసుకుంటామని పార్టీలో చేరిన వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ వింగ్ కాకుమూరు వెంకట రెడ్డి, పార్టీలో చేరిన వారిలో పెంచల నరసయ్య, రమేష్, వెంకటేశ్వర్లు, వెంకటయ్య, సాయి, పామర్తి రామయ్య తదితరులు ఉన్నారు.

# వివాహ వేడుకల్లో ఉదయగిరి నియోజకవర్గం వైసీపీ నాయకులు

సీతారామపురం ఏప్రిల్ 04 వాస్తవ తెలంగాణ ప్రతినిధి :సీతారామపురం మండలంలోని ఓగూరు వాండ్ల పల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు పెద్ద అల్లూరి రెడ్డి కుమారుడు చిన్నపరెడ్డి వివాహ వేడుకలకు ఉదయగిరి నియోజకవర్గం వైసీపీ సీనియర్ నాయకుడు, మాజీ జెడ్పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పిసి అల్లూరు రాజు లు హాజరై నూతన వరుడిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గండిపాలెం మాజీ ఎంపిటిసి పాముల రమణయ్య, చిన్ననాగంపల్లి సర్పంచ్ మునగల



రామచంద్రారెడ్డి, దేవిశెట్టిపల్లి మాజీ సర్పంచ్ రేనాటి సుధాకర్ నాయుడు, సీనియర్ నాయకులు దయాకర్ రెడ్డి, బేరీ భాస్కర్ రెడ్డి, సుబ్బారావు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరి తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ సహాయ రిటర్నింగ్ అధికారి నెహ్రూ బాబు చదివేంద్రం ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో భాగంగా కార్యాలయానికి వచ్చి రాజకీయ నాయకులు అధికారులు ప్రజల దాహార్తి తీర్చేందుకు మంచి నీటి సౌకర్యం కల్పించామన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్


కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మొన్న ఆలా -నేడు ఇలా మన్నేటికీ సన్మానం




ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి: మన్నేటి చేస్తున్న సేవా కార్యక్రమాలకు ముగ్దులయ్యి గంగుల వారి చెరువుపల్లి ,సంజీవ్ రాజు పల్లి కి చెందిన పలువురు వైసీపీ యువత ఉదయగిరి మాజీ వ్యవసాయ కమిటీ చైర్మన్ మన్నేటి వెంకట రెడ్డి ని మర్యాద పూర్వకం కలసి దుశ్శాలువతో సన్మానించారు .అనంతరం మన్నేటి మాట్లాడుతూ యువతను అన్ని విధాలుగా ఆదుకోవాలంటే టీడీపీ జాతీయ అధ్యక్షులు %డ% మాజీ సీఎం చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రి చేసుకోవాలని అన్నారు .తెలుగుదేశం పార్టీ యువతకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని అయన తెలియజేసారు . పార్టీ బలోపేతానికి కృషి యువత కృషి చేయాలనీ మన్నేటి వారికి సూచించారు .త్వరలోనే టీడీపీ పార్టీ లో చేరుతామని యువత మన్నేటి కి తెలిపారు. రానున్న రోజులలో చెరువుపల్లి ,సంజీవ్ రాజు పల్లి గ్రామాలలో అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని అయన హామీ ఇచ్చారు .తెలుగుదేశం పార్టీ బలోపేతానికి యువత కీలకపాత్రను పోషించాలని అయన సూచించారు .ఈ కార్యక్రమం లో సాయి కృష్ణం రాజు ,మనోజ్ ,సింహాద్రి ,వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు .విషయం తెలుసుకున్న వైసీపీ ఉదయగిరి మండల నాయకులూ మన్నేటి వెంకట రెడ్డి కి ప్రజలలో వస్తున్న ఆదరణ ను చూసి కావలనే దురుద్దేశం తో ఆ యువకులు టీడీపీ వారని వారిని ప్రలోభాలకు గురిచేసి మన్నేటి వెంకట రెడ్డి కి చెందిన 50 కుటుంబాలు వైసీపీ లో చేరాయంటూ దుష్ప్రచారం చేసారని మాజీ ఉదయగిరి నియోజకవర్గ %ఇచీూఖీ% నాయకులూ కప్పా సత్యనారాయణ రాజు తెలిపారు .కొన్ని సాంఘిక మాధ్యమాలలో విషప్రచారం చేసారు.మన్నేటి యువకులకు ఒక బ్రాండ్ వైసీపీ నాయకులూ మొదట అది తెలుసుకొని ప్రవర్తించాలని తెలిపారు .మన్నేటి వెంకట రెడ్డి ఎప్పుడు యువతకు ఆదర్శం గా ఉంటారని వైసీపీ నాయకులూ లాగ ప్రలోభాలకు గురిచేసి పార్టీ లోకి తీసుకురావలసిన అవసరం లేదని ఇప్పటి వరకు ఆ అవసరం రాలేదని ఇకపై రాదని అన్నారు .మన్నేటి వెంకట రెడ్డి కి ప్రజలలో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక వైసీపీ నాయకులూ ఇలాంటి అసత్య ప్రచారాలు చేయడం మంచిది కాదని అన్నారు .మన ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్ననలు పొంది మనసున్న మహారాజు గా పేరుపొందిన మన్నేటి వెంకట రెడ్డి పై మరోసారి ఇలాంటి అసత్య ప్రచారాలు చేస్తే సహించబోమని ఆయన అన్నారు

# ఉదయగిరి వెంగళరావు నగర్ ఇఫ్తార్ ఇందులో పాల్గొన్న కాకర్ల ముస్లిం సోదరులతో కలిసి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

ఉదయగిరి ఏప్రిల్ వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండలం వెంగళరావు నగర్ లో రంజాన్ మాస పర్వదినాన్ని పురస్కరించుకొని దీక్ష భూనిన ముస్లిం సోదరులతో కలిసి ఉదయగిరి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.ముందుగా ముస్లిం సోదరులు కాకర్ల సురేష్ గారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం దర్గాలో ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాకర్ల మాట్లాడుతూ రంజాన్ మాసపర్వదినాన్ని పురస్కరించుకొని దీక్ష చేస్తున్న వారందరూ విజయవంతంగా దీక్షను పూర్తి చేయాలన్నారు. అల్లా వారి కోర్కెలను నెరవేర్చాలని ప్రార్థించారు. ముస్లిం సోదరులకు సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.



# అసత్య ప్రచారాలతో జగనన్నను ప్రజల నుంచి దూరం చేయలేరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి.


రాబోయేది వైఎస్సార్సీపీ ప్రభుత్వమే.
సంక్షేమాన్ని అందించాం కాబట్టే నిర్భయంగా ఓటు అడుగుతున్నాం.
వీర్లగుడిపాడులో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మేకపాటి.

ఆత్మకూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):ప్రతిపక్ష పార్టీలు, పచ్చ మీడియా కలసి జగనన్న మీద ఎన్ని అసత్య ప్రచారాలు చేసినా ప్రజలందరికి సంక్షేమ పాలన అందించిన ఆయనను ప్రజల నుంచి దూరం చేయలేరని, రానున్న ఎన్నికల్లో జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.గురువారం సంగం మండలం వీర్లగుడిపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న దేవాలయాల్లో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ప్రజలతో ముఖాముఖి మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాల సంక్షేమాన్ని వివరించి రానున్న రోజుల్లో చేపట్టబోయే పనులను మీకు తెలియచేస్తున్నామని, జగన్ననకు మళ్లీ అవకాశమిస్తే మరింత సంక్షేమాన్ని అందిస్తారంటూ ప్రజలకు తెలుపుతూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేమేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ వీర్లగుడిపాడు పంచాయతీలో 312 మంది లబ్దిదారులకు గత ఐదు సంవత్సరాలల్లో సంక్షేమాభివృద్ధి కోసం రూ.4.97 కోట్లను జగన్నన అందచేశారని వివరించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా రూ.6లక్షలు అందచేయడం జరిగిందని, ఈ గ్రామంలో ప్రజలు మా దృష్టికి తీసుకొచ్చిన రెవెన్యూ సమస్యల్లో అధిక శాతం పరిశీలించి పరిష్కరించడం జరిగిందని వివరించరు.రానున్న ఐదు సంవత్సరాల కాలంలో వీర్లగుడిపాడు గ్రామస్తులు కోరిన విధంగా అవసరమైన మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి గ్రామాన్ని అభివృద్ధిలోకి తీసుకొచ్చేందుకు, సంక్షేమం తప్పుదారి పట్టకుండా అందేందుకు సచివాలయం, వాలంటీర్ వ్యవస్థలను ఏర్పాటు చేశారని, ప్రతిపక్ష పార్టీలు వాలంటీర్ల సేవలను నిలుపుదల చేయడంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో ప్రత్యక్షంగా చూస్తున్నామని, జగనన్న ప్రజలందరి అవసరాలను తెలుసుకునే ఇలాంటి వ్యవస్థలను ఏర్పాటు చేశారని వివరించారు.జగనన్న అందచేస్తున్న సంక్షేమం ప్రతి ఇంటికి చేరిదని, అందుకే ధైర్యంగా ఓటు అడిగేందుకు వస్తున్నామని, ప్రజల్లో మాకు లభిస్తున్న ఆదరణ చూస్తేనే జగన్నన విజయం తధ్యమన్న విషయం సుస్పష్టంగా అర్థమవుతుందని అన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు జగనన్నకు ప్రజాబలం తగ్గిందంటూ అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని, ప్రజలు మాత్రం జగనన్న వెంటే ఉంటున్నారన్న విషయం ఆయన నిర్వహిస్తున్న సిద్ధం సభల ద్వారా తెలుస్తుందని అన్నారు.రాష్ట్రంలో ఆయన నిర్వహించిన నాలుగు సిద్ధం సభలకు లభించిన ప్రజాదరణ చూసి ప్రతిపక్ష నాయకులకు ఓర్వలేకపోతున్నారని అన్నారు. మేమంతా సిద్ధం పేరుతో మళ్లీ జగనన్న ప్రజల్లోకి వస్తున్నారని, శనివారం కావలి హైవేలో సభ జరగనుందని, ఆత్మకూరు నియోజకవర్గం నుంచి కూడా అధిక మంది వైఎస్సార్సీపీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు సిద్ధమవుతున్నారన్నారు. జగనన్న ప్రజాదరణతో ఆయన కోరుకున్న విధంగా 175కు 175 స్థానాల్లో తప్పక విజయం సాధిస్తామని పేర్కన్నారు.

# ఉత్తరకి క్రియల్లో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి

సీతారామపురం, ఏప్రిల్ 04. వాస్తవ తెలంగాణ ప్రతినిధి :సీతారామపురం మండలంలోని మండలం పొలం గారి పల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు అబ్బి రెడ్డి సతీమణి కొండమ్మ ఉత్తర క్రియల్లో పాల్గొని ఆమె చిత్ర పటానికి ఉదయగిరి నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు, మాజీ జెడ్పిటిసి దుగ్గిరెడ్డి గురువారెడ్డి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పిసి అల్లూరు రాజు లు నివాళలర్పించారు. అనంతరం అబ్బి రెడ్డి ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో గండిపాలెం మాజీ ఎంపీటీసీ పాముల రమణయ్య, చిన్న నాగం పల్లి సర్పంచ్ మునగల రామచంద్ర రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు గోరంట్ల తిరుపాలు,దేవి శెట్టిపల్లి మాజీ సర్పంచ్ రేనాటి సుధాకర్ నాయుడు, వైసిపి నాయకులు దయాకర్ రెడ్డి, తిరుమలరెడ్డి, బేరి భాస్కర్ రెడ్డి,సుబ్బారావు,నవీన్ రాయల్,శ్రీ హరి రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఉదయగిరి కాంగ్రెస్ అభ్యర్థి నేనే : సోము అనిల్ కుమార్

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరిలోని కాంగ్రెస్ కార్యాలయం ఆవరణంలో సోము అనిల్ కుమార్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సేవలను కొని ఆడారు అలాగే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా షర్మిల 20 సూత్రాలతో మేనిఫెస్టో విడుదల చేసిందని అన్నారు కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసేందుకు ఆ భాగ్యం నాకు దక్కిందని అనిల్ కుమార్ అభిప్రాయపడ్డారు ఆనందం వ్యక్తం చేశారు పార్టీని ముందుకు నడపాలి అని అన్నాడు గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన గొప్పతనం కొంతమంది మర్చిపోయారన్న అన్నారు ప్రజా పాలనలో పార్టీలలో ఇబ్బందులకు గురిచేస్తుందని బిజెపి ఉంటే మరల వ్యవస్థ ఎక్కడికో బిజెపి తీసుకుపోతుందని అన్నారు ఈనాడు ఆర్థిక పరిస్థితి అంత దారుణంగా ఉందని అన్నారు పెట్టి దేశాన్ని ముందుకు తీసుకుపోయిందని అన్నారు భారతదేశంలో జూన్ 4వ తేదీన రాహుల్ గాంధీ ప్రధానమంత్రిగా జాతీయ జెండాను ఎగరవేస్తారని అన్నారు పిసిసి పీసీసీ పిసిసి అధ్యక్షురాలు వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీకి శోభ వచ్చిందని అన్నారు ప్రత్యేక హోదాపై రాష్ట్రం పట్టు పట్టుతుందని రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తే చాలా పరిశ్రమలు వస్తాయని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ప్రతి ఇంటికి 8.33 మూడురూపాయిలు ప్రతి ఇంటికి వేస్తామన్నారు అలాగే పెన్షన్ 4000 చేస్తామన్నారు వికలాంగుల పింఛను 6000 చేస్తామన్నారు అలాగే రుణమాఫీ రెండు లక్షలు చొప్పున రైతన్నలకు భరోసా ఇచ్చామన్నారు ఈ కార్యక్రమంలో జలదంకి మండల అధ్యక్షులు నరేంద్ర చౌదరి విజయ్ కుమార్ బాబురావు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



# వ్యాపారస్తులకు పూర్తి అండగా వీపీఆర్, నారాయణ ఉంటారు


ఇంటింటి ప్రచారంలో టీడీపీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి

నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):నెల్లూరు సిటీ నియోజకవర్గం 6వ డివిజన్ లోని స్టోన్ హౌస్ పేట, పప్పుల వీధి ప్రాంతాల్లో నేడు టీడీపీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి టీడీపీ జనసేన బీజేపీ కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు, పొంగూరు నారాయణ గార్లకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ కోవిడ్ సమయంలో వైసీపీ నేతలు ఈ ప్రాంతంలోని వ్యాపారస్తులకు ఎన్ని ఇబ్బందులు కలిగించారో ఇప్పటికి కూడా ఓ పీడ కలలా అనేక మంది వివరిస్తున్నారని అన్నారు. ఆర్యవైశ్యులు, వివిధ రకాల చిరు వ్యాపారస్తులు ఎక్కువగా ఉండే ఈ ప్రాంతం నగరానికి ఆయువుపట్టు లాంటిదని అన్నారు. వ్యాపారాభివృద్ధిలో కష్టనష్టాలు తెలిసిన వారు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు, నారాయణ గారు అని, వారిని గెలిపిస్తే ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తారని తెలిపారు. ఇరువురిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్ధించారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని రక్షించాలి

సీతారామపురం,ఏప్రిల్ 04 వాస్తవ తెలంగాణ ప్రతినిధి :అడవికి నిప్పు పెట్టడం ఆంధ్రప్రదేశ్ అటవీ చట్టం 1967 ప్రకారం నేరమని డి ఆర్ ఓ కె.వి.ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం ఆయన సిబ్బందితో కలిసి మండలంలోని పండ్రంగి ,దేవమ్మ చెరువు గ్రామాలలో పర్యటించి అక్కడి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో అడవిలో కొత్త గడ్డి పెరుగుట కోసం ఎండుగడ్డి ని కాల్చడం అనేది మూర%ంపు చర్య అని కావున ఎండు గడ్డిని కాల్చకపోయినా కొత్త గండి వస్తుందని ఆయన తెలిపారు. గొర్రెలు మేకలు బర్రెలు ఆవుల కాపరులకు మరియు చీపురుపల్లలు కోసుకునే వాళ్ళు అడవిలోకి అక్రమంగా ప్రవేసించడమే గాక కొత్త గడ్డి కోసం అడవికి నిప్పు పెడుతున్నారని సమాచారం వస్తుందని వారిపై నిఘా ఉంచామన్నారు. అడవి లోకి ప్రవేశించడం, వేటాడడం, అక్రమంగా అడవి చెట్లను నరకడం మరియు మళ్ళీ గడ్డి పెరుగుటకు అడవికి నీకు పెట్టడం అనేవి చట్ట రీత్యా నేరమని ఆయన తెలిపారు.అడవులకు నిప్పు పెట్టడం వలన వన్య ప్రాణులకు, చిన్న



చిన్న మొక్కలు, అడవులకు నష్టం జరుగుతుందని అంతేకాకుండా వాతావరణ సమతుల్యత దెబ్బతిని సకాలంలో వర్షాలు పడక పోవడం ఆకస్మిక వరదలు సంభవించి ప్రాణ ఆస్తి నష్టం సంభవిస్తుందని కావునా అడవుల్లోకి అక్రమంగా ప్రవేశించే వారు నిప్పు పెట్టుట నేరమని అట్లు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అడవులలో మద్యం సేవించడం, ప్రయాణాలు చేసే వారు వాహనాలు నడుపుతూ సిగరెట్లు ధూమపానం చేసి నిప్పును పడేయడం వంటివి చేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో బీట్ అధికారులు గౌతమ్, ఖాజా రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

సీతారామపురం, ఏప్రిల్ 04 వాస్తవ తెలంగాణ ప్రతినిధి : రానున్న



అసెంబ్లీ ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇస్తే గెలిచిన నాలుగు సంవత్సరాలలోనే ఉదయగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఉదయగిరి నియోజకవర్గ టిడిపి ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ పేర్కొన్నారు. గురువారం సీతారామపురం మండలంలోని చిన్ననాగంపల్లి, పబ్బులేటిపల్లి, గుండుపల్లి ,మారం రెడ్డి పల్లి, సీతారామపురం పంచాయతీలలో నందు పల్లె పల్లెకు కాకర్ల కార్యక్రమాన్ని ప్రారంభించి ఇంటింటికి తిరిగి టిడిపి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తూ ఎమ్మెల్యేగా ఒక్కసారి అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని పంచాయతీల కూటమి పార్టీల శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని కూటమి అభ్యర్థి కాకర్ల సురేష్ కు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా మహిళలు పూలాభిషేకం చేసి విజయాన్ని చేకూరేలా ఆశీర్వదించారు. అనంతరం ప్రతి ఇంటికి తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి మేకపాటి కుటుంబం సీతారామపురం మండలానికి వెలిగొండ, సీతారామసాగర్ ప్రాజెక్టుల నీరు అందిస్తామని చెబుతూ ఓట్లు దండుకుంటున్నారే కానీ నీరు అందించిన పాపాన పోలేదనీ, ఇప్పటికీ ఆ రెండు ప్రాజెక్టుల ను సాకుగా చూపి ఓట్లు అడుగుతూ పబ్బం గడుపుకుంటున్నారని, సీతారామపురం మండల ప్రజలు వారి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. గత మూడు సంవత్సరాలుగా నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్నానని కాకర్ల సురేష్ తెలిపారు. ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాలలోకి వచ్చానని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన నాలుగు సంవత్సరాలలోనే నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలు కంపెనీలను తీసుకువచ్చి వలసలను నివారించి యువతకు మార్గదర్శకాలను చూపుతానన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే ఉదయగిరి నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు నీ ముఖ్యమంత్రిగా చేసుకుంటే అభివృద్ధి సంక్షేమం పరుగులు పెడతాయన్నారు. నెల్లూరు టిడిపి ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పోటీ చేస్తున్నారని ఆయన ఇప్పటికే విపిఆర్ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ జిల్లా మొత్తం సొంత నిధులు వెచ్చించి ఉదయగిరి నియోజకవర్గంలో 150 సృజల ధార వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసిన ఘనత ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికే దక్కుతుందన్నారు. కావున సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నీ ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. వేమిరెడ్డి, కాకర్ల గెలుపు ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి మైలురాయన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి ఉదయగిరి నియోజకవర్గంలో తాగునీటి సమస్యను తొలగించి, విద్య వైద్యం యువతకు ఉపాధి అవకాశాలను కల్పించి ఉదయగిరి నియోజకవర్గ పేద ప్రజల రూపురేఖలు మారుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ కప్పు ప్రభాకర్ రాజు, జనసేన నియోజకవర్గ నాయకులు భోగినేని కాశీరావు, ఆలూరు రవీంద్ర, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి కదిరి రంగారావు, బిజెపి మండల అధ్యక్షుడు శింగాల రమణయ్య,మేకపాటి మాలాద్రి, అంబ వరపు వెంకటరెడ్డి, పిచ్చిరెడ్డి మండల టిడిపి నాయకులు చింతల శ్రీను, కలివేల జ్యోతి, గాజులపల్లి చంద్రారెడ్డి, కల్లూరి జనార్దన్ రెడ్డి, నేలటూరి అబ్రహం, కొడవటికంటి భాగ్యమ్మ, కల్లూరి వెంకటరెడ్డి, కలివేల బాలస్వామి, చెన్నకేశవులు, జాషువా, వెంకటేశ్వర్లు, పిడుగు రమేష్, సింగాల నాగేష్, ఆదయ్య, ముత్తూరు వెంకటసుబ్బయ్య, ఇజ్రాయిల్, కలివేల బాబు, ఆలూరి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులు లను ఆశీర్వదించిన : నాయకులు



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ పోతురాజు పల్లి కమాన్ స్థానిక సీనియర్ నాయకులు సుగునాల నారాయణచారి సులోచన కుమారుడు శ్రీనివాస్ చారి తో రమ్యశ్రీ (భవాని) లతో జరిగిన వివాహ మహోత్సవ వేడుకకు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుద్ద భాగ్యరాజు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుద్ద భాగ్యరాజ్ , సీనియర్ నాయకులు జగ్గన్న దామోదర్ రెడ్డి, ఐలయ్యయాదవ్, న్యాయవాదులు శ్రీనివాస్, అశోక్, మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన డిసిసిబి డైరెక్టర్ మేకలమల్లిబాబు

ఖమ్మం వాస్తవ తెలంగాణ4: వివాహ కార్యక్రమాలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ వివాహానికి సంబంధించి ముహూర్తాలు ఈనెల 28 తో ముగిసిన తర్వాత తిరిగి ఆగస్టు నెలలో మాత్రమే ముహూర్తాలు ఉ ఒడటం వలన వివాహ కార్యక్రమాలు ఇబ్బందిగా కొనసాగుతున్నాయి. దీనివలన రాజకీయ నాయకులు విరామం లేకుండా, సూర్యుని అధిక వేడిమిని సైతం తట్టుకుంటూ కార్యక్రమాలకు హాజరు కావలసి వస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ గురువారం ఉదయం నుండి సాయంత్రం వరకు 12 వివాహ కార్యక్రమాలలో పాల్గొని నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు.కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రామానికి చెందిన జర్పలా లాలు - పార్వతిల కూతురు అనిత, సురేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం కొత్త తండా - ముత్యాలంపాడు గ్రామానికి చెందిన భూక్యా సోన,కేలి, ఇస్తారిల కూతురు డాక్టర్ అరుణ, డాక్టర్ సాగర్ ల వివాహం టేకులపల్లి మండలం బేతంపూడి గ్రామానికి చెందిన బైకానీమాధవి - సర్వేష్(లేట్)ల కుమారుడు నరేష్ రమ్యల వివాహం,పండితాపురం గ్రామానికి చెందిన ఆంగోత్ రామకోటి - విజయల కూతురు మౌనిక, రమేష్ ల వివాహం, పండితాపురం గ్రామానికి చెందిన బానోత్ శంకర్



నాయక్ - విజయ ల కూతురు భావన, సాయిల వివాహం చింతకాని మండలం తిమ్మినేనిపాలెం గ్రామానికి చెందిన గోపి యాదవ్-అభినయల వివాహం, ఖమ్మం రూరల్ మండలం గూడూరు పాడు గ్రామానికి చెందిన అల్లిక నరసయ్య పద్మ ల కుమారుడు సాయి-త్రివేణిల వివాహాలకు మరియు ఖమ్మం నగరంలో, ఇల్లందు పట్టణంలో వివాహాల కార్యక్రమాలలో పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అల్లిక నరసయ్య, అల్లిక వెంకటేశ్వర్లు, బానోతు నరసింహ నాయక్, భూక్య నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాద్, మేకల మల్లికార్జునరావు, పగడాల నాగేశ్వరరావు, మేకల సురేష్, సాయి, ఆంగోత్ రవి, జర్పల లాలు, కేలోత్ సుక్య, బానోత్ రాంజీ తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూపరుల ఆచరించిన పొంగులేటి ప్రసాద్ రెడ్డి

కూసుమంచి వాస్తవ తెలంగాణ : నూతన వధూవరులకు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఆశీర్వాదం కూసుమంచి/ఖమ్మం రూ-రల్ కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పలు కొత్త జంటలను ఆశీర్వదించారు. గురువారం హైదరాబాద్ నుంచి వచ్చిన ఆయనకు నాయకన్ గూడెం టోల్ ప్లాజా వద్ద కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. నాయక న్ గూడెంలో లిక్కి వెంకటేశ్వర్లు కుమారుడు ప్రదీప్ వివాహ వేడుకకు హాజరై కొత్తజంట ను ఆశీర్వదించారు. ఇదే గ్రామంలో అనారోగ్య%శీ%తో బాధపడుతున్న జహంగీర్ తల్లిని, పెరిక సింగారంలో అజ్మీరా మంగ్యాను పరామర్శించారు. అజ్మీరా దీప్లా కుమార్తె కల్యాణానికి హాజరై నూతన వధూవరులను దీవించారు. ఖమ్మం రూరల్ మండలం లో టీసీ వీ ఫంక్షన్ హాల్ లో కూసుమంచి మండలం కొత్తూ-రుకు చెందిన ముసుగుల వెంకటరెడ్డి కుమార్తెను ఆశీర్వదించారు.



ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కోటియా నాయక్ కు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



కూసుమంచి వాస్తవ తెలంగాణ: భూక్యా కొట్యా నాయక్ గారి పార్థివదేహానికి నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు. నేలకొండపల్లి మండలం మంగాపురం తండా గ్రామం నేలకొండపల్లి మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్యా చిన్నా నాయక్ గారి తండ్రిగారైన భూక్యా కొట్యా నాయక్ గారు ఈ రోజు అనారోగ్య కారణంగా మరణించడం జరిగింది వారి పార్థివదేహానికి నివాళు లర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బొడ్డు బొందయ్య ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు ఎస్సీ సెల్ పాలేరు డివిజన్ మాజీ అధ్యక్షులు సూరేపల్లి రవి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మార్తి కోటి యువజన కాంగ్రెస్ నాయకులు యాతాకుల శ్రీనాధ్ బానోత్ నరేష్ దనవతు సంతోష్ గొలుసు పవన్ భూక్యా బాలాజీ చిలకల లింగయ్య కాలపంగు వీరబాబు తదితరులు

# ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ల పంపిణీ



ఆర్మూర్ ఏప్రిల్ 4 వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో గురువారం రోడ్డుపై కూరగాయ వ్యాపారులకు ఆరోగ్య సిబ్బంది ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా మామిడిపల్లి బస్తి దవాఖాన వైద్యాధికారిణి ప్రీతి పావని మాట్లాడుతూ వడదెబ్బ అనేది తక్షణ వైద్య సహాయం అందవలసిన పరిస్థితి అని శరీరంలోని ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెంటిగ్రేడ్ అంతకంటే అధికంగా అయినప్పుడు వడదెబ్బ కు గురైనట్లుగా నిర్ధారించుకోవాలని సూచించారు. మధ్యాహ్నం పూట అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దని బయటకు వెళ్లవలసిన అవ-సరం వచ్చినప్పుడు సన్నని కాటన్ వస్త్రాలు ధరించాలని నెత్తికి వేడి తగలకుండా రక్షణగా కాటన్ టవల కానీ టోపీ కానీ ధరించాలని తెలియజేశారు. శరీరంలో నుండి చెమట రూపంలో నీరు వెళ్లిపోవడం వల్ల శక్తిహీనంగా అవ్వడం జరుగుతుంది దీనికోసం ఓ ఆర్ ఎస్ పాకెట్లో త్రాగడం వల్ల కోల్పోయిన శక్తిని తిరిగి పొందవచ్చు అన్నారు వడదెబ్బ యొక్క లక్షణాలు అలసట, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, చికాకు, స్పృహ కోల్పోవడం, వాంతులు, తలనొప్పి, లాంటివి ఉన్నచో వడదెబ్బ సోకిందనుకోవాలి. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త జక్కుల మోహన్ స్టాఫ్ నర్స్ స్రవంతి ఆశా కార్యకర్తలు మమత, సుభద్ర ,రమ తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరును ఆశీర్వదించిన ఎంపీపీ శ్రీనివాస్ ఎంపీటీసీ వీరభద్రం

కూసుమంచి వాస్తవ తెలంగాణ: నూతన వధూవరులను ఆశీర్వదించిన కూసుమంచి మండలం ఎంపీపీ భానోత్ శ్రీనివాస్ నాయక్ కురట్లగూడెం గ్రామం వాసంశెట్టి గోపి, శ్రావణి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్ మరియు పెరిక సింగారం ఎంపీటీసీ మోదుగు వీరభద్రం గారు, కల్లూరు గూడెం సొసైటీ చైర్మన్ వాసంశెట్టి వెంకటేశ్వర్లు గారు పాల్గొన్నారు



# తోటి విలేఖరికి మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ (518) చేయూత

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి మల్కాజిగిరికి :చెందిన ఓ తెలుగు దినపత్రికలో విలేఖరిగా పని చేస్తున్న నూనెముం తల రాజుగౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదాని గరయ్యాడు. ముంచేతికి, పలు చోట్ల ఆయనకు గాయాలవడంతో పాటు మణికట్టు క్రింద భాగం విరిగింది. వైద్య చికిత్స నిమిత్తం మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ (518) ఆధ్వర్యంలో బాధితుడు రాజు గౌడ్ కు రూ.14500 చెక్కు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్. బాలరాజు వై. విశాల్ మాట్లాడుతూ... త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. ఆపదలో ఉన్న విలేకరుల చేయుతనందించే విధంగా ప్రెస్ క్లబ్ కృషి చేయనుందని వారు



తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు సునీల్ రెడ్డి, రవి యాదవ్, మనోహర్, లవ కుమార్, శివకుమార్, శ్రీకాంత్, చావా శంకర్, పవన్, సంగమేశ్వర్, కుమ్మరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# పలుశుభకార్యాలకు హాజరైన దయాకర్ రెడ్డి



వాస్తవ తెలంగాణ కూసుమంచి: జిల్లాలో తుంబూరు దయాకర్ రెడ్డి పర్యటన ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి జిల్లాలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా కొణిజర్ల మండలం తీగల బంజర, ఏన్కూర్ మండలం జన్నారం క్రాస్ రోడ్ లో జరిగిన వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టు వస్త్రాలను కానుకగా అందజేశారు. అదేవిధంగా జూలూరుపాడు మండలం అనంతారం గ్రామంలో జరిగిన వీరాంజనేయ స్వామి దేవాలయ ప్రతిష్టా మహెూరీత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో దయాకర్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. అనంతరం కారేపల్లి మండలంలో జరిగిన పలు వివాహాది శు భకార్యక్రమాలకు హాజరయ్యారు.

# క్షత్రియ ఇంజనీరింగ్ లో క్యూ స్పైడర్ వారి ప్రాంగణ నియామకాలు

ఆర్మూర్ ఏప్రిల్ 04, వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆర్మూర్ లోని క్షత్రియ



ఇంజనీరింగ్ కళాశాలలో క్యూ స్పైడర్ హైదరాబాద్ వారి కళాశాల ప్రాంగణ నియమాకాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కళాశాల నాలుగవ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. క్యూ స్పైడర్ కంపెనీ తరఫునుంచి హెచ్ ఆర్ ప్రతినిధులు యామిని శ్రావ్య మరియు ప్రియాంక కోలార్ లు నియామక ప్రక్రియను నిర్వహించారు. తొలి రౌండులో ఆప్టిట్యూడ్ టెస్ట్ నిర్వహించారు, రెండవ రౌండ్ గ్రూప్ డిస్కషన్, మూడవ రౌండ్ పర్సనల్ ఇంటర్వ్యూ లను నిర్వహించారు. ఈ మూడు రౌండ్లలో విద్యార్థులందరూ తమ ప్రతిభను చాటి చివరికి 22 విద్యార్థులు సెలెక్ట్ కావడం జరిగింది. ఇట్టి నియామక కార్యక్రమంలో కాలేజీ సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ అల్జాపూర్ దేవేందర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్కే పాండే వివిధ విభాగాతిపతులు పాల్గొన్నారు. కళాశాల టిపిఓ సునీల్ గటడి ఈ నియామక ప్రక్రియను సమన్వయ పరిచారు. ఇట్టి ప్రాంగణ నియామకం లో ఎంపికైనటువంటి విద్యార్థిని విద్యార్థులను కళాశాల యా-జమాన్యం మరియు ప్రిన్సిపాల్ అభినందించారు.

# ఆత్మరక్షణకు మానసిక ధైర్యానికి కరాటే దోహదం



: నీలకంఠం ఫారెస్ట్ రేంజ్ అధికారి

జహీరాబాద్ వాస్తవ తెలంగాణ ప్రతినిధి: జహీరాబాద్ ఆత్మ రక్షణకు, మనోధైర్యానికి, కారాటే ఎంతో దోహద పడుతుందని అటవి శాఖా జహీరాబాద్ రేంజ్ అధికారి నీలకంఠం అన్నారు. జహీరాబాద్ పట్టణం ఆదర్శ నగర్ పార్క్ లో తైకాన్డో కరాటే పోటీలో విజయం సాధించిన కరాటే విద్యార్థులకు ఆయా హెూదా బెల్ట్ లను ప్రధానం చేశారు. ఈ కార్రామానికి ముఖ్య అతిథిగా అటవి శాఖా రేంజ్ అధికారి నిలకంఠం హాజరయ్యి మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు కరాటే లో రాణించిన వారికి, దేహదారుఢ్యం, ఆరోగ్యం తో పాటు, మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. పోలీస్, రక్షణ వ్యవస్థలో అవకాశాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో తైకాన్డో ప్రోఫెషినల్ మాస్టర్ లు అంజి అమిత్ రాజ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇస్తారు విందులో పాల్గొన్న కార్పొరేటర్ ప్రేమ్ కుమార్

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి :ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ తో పాటు ముస్లిం మత పెద్దలు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో సయ్యద్ మబ్బు, ఫారూక్, ఫరీద్, మేమిన్ బాష, గౌస్ బాయ్, ఆరిఫ్, ఫైజల్, షకీల్, మజీద్, వెంకటేష్ యాదవ్, బి కే శ్రీనివాస్, ఉమేష్ సింగ్, సత్యమూర్తి, వినోద్ యాదవ్, పంజా శ్రీనివాస్ యాదవ్, సత్యనారాయణ, బాబు, వెంకు, సంతోష్ రాందాస్, సంపత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు



# రామగుండం,గోదావరిఖని కి చెందిన జానపద కళాకారుడు అంబాల రాజయ్యకు ఉత్తమ నంది అవార్డ్

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు )గోదావరిఖని 28వ డివిజన్ లెనిన్ నగర్ చెందిన జానపద కళాకారుడు అంబాల రాజయ్యకు వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న వారిని గుర్తించి నంది ప్రతిభా పురస్కారం 2024 అవార్డుని శిఖర ఆర్ట్స్ హైదరాబాద్ సంస్థ రవీంద్రభారతిలో జానపద కళాకారుడు అంబాల రాజయ్యకు పురస్కారాలు అందించారు. ఈ ప్రతిష్టాత్మకమైన అవార్డుకు ఎంపికయ్యారు. వీరికి ప్రముఖ కవి కథారచయిత దర్శకులు జే కే బారవి, సినీ రచయిత మౌనశ్రీ మల్లిక్, సినిమాటోగ్రాఫర్ అశోక్ కుమార్, సెన్సార్ బోర్డ్ మెంబర్ దరువు ఎల్లన్న, పీసీసీ అధికార ప్రతినిధి మరికంటి భవానిరెడ్డి ల చేతుల మీదుగా నిర్వాహకులు పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా అంబాల రాజయ్య మాట్లాడుతూ జానపద కళా రంగంలో విశిష్ట సేవలు అందించినందుకు గాను గుర్తించి నన్ను అవార్డుకు ఎంపిక



చేసినందుకు ప్రోగ్రాం డైరెక్టర్ ఉప్పులేటి నరేష్ కు తెలంగాణ ధూమ్ ధామ్ ఫౌండర్ అంతడుపుల నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లో హైఅలర్ట్.

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు )ఛత్తీస్‌గఢ్ లో వరుస ఎన్కౌంటర్ లకు నిరసనగా నేడు ఏజెన్సీ లో బంద్ కు మావోయిస్టులు పిలుపునిచ్చారు. దీంతో తెలంగాణ సరిహద్దుల్లో పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు. ఇప్పటికే పోలీస్ బృందాలు ఏజెన్సీ ఏరియాలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. గత రాత్రి నుంచి తెలంగాణ ఆర్టీసి మారుమూల గ్రామాలకు బస్సులను నిలిపివేసింది. ఇక ఈ కాల్పులతో నాలుగు రోజుల్లో రెండు ఎన్కౌంటర్ లలో భాగంగా 18 మంది మావోయిస్టులు మృతి చెందారు.



# ఎన్ఎస్ఎస్ విద్యార్థులలో సామాజిక సేవా భావాన్ని పెంపొందిస్తుంది తారా కళాశాల ప్రిన్సిపల్ కె ఎస్ ఎస్ రత్న ప్రసా




సదాశివపేట వాస్తువ తెలంగాణ న్యూస్ ప్రతినిధి సంగారెడ్డి జిల్లా:తారా ప్రభుత్వ కళాశాల(%ూ%), సంగారెడ్డి ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 2,3 మరియు 4 ల ఆధ్వర్యంలో దత్తత గ్రామాలైన కలభగూర్, చింతలపల్లి మరియు అంగడిపేట గ్రామాలలో శీతాకాల ప్రత్యేక శిబిరా లలో వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ కే ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. దత్తత గ్రామాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న శీతాకాల ప్రత్యేక శిబిరాలను ప్రిన్సిపల్ సందర్శించి గత నా ఆరు రోజులపాటు వివిధ కార్యక్రమాలను నిర్వహించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులలో శ్రమ విలువను ,సామాజిక సేవా భావాన్ని, జీవన నైపుణ్యాలను ,ఇతరులపై ఆధారపడకుండా స్వతంత్రంగా జీవించే విధానాన్ని నేర్పుతుందని, వాలంటీర్లలో మానవసేవయే మాధవసేవ అనే భావనను పెంపొందిస్తుందని, అందుకొరకే తమ కళాశాల వాలంటీర్ల తో ఈ ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపినారు. ఎన్ఎస్ఎస్ శిబిరాలలో ఆరవ రోజు దత్తత గ్రామాలలో ఎమ్మెన్నార్ దంత వైద్యశాల వారి సహకారంతో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని, ఇందులో వాలంటీర్లు అందరికీ దంత పరీక్షలు చేయించడమే కాక గ్రామస్తులకు కూడా ఉచితంగా దంత పరీక్షలను నిర్వహించడం జరిగిందని తెలిపినారు, మన ఆరోగ్యములో దంతా లకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని, వాటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గుటక, గంజాయి, మద్యపానము, సేవిస్తే దంతాలు విచ్ఛిన్నమై క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని కాబట్టి దంతాల విషయములో ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండి, దంత పరిరక్షణ విషయములో జాగ్రత్తగా ఉండాలని తెలిపినారు. ఎన్ఎస్ఎస్ శిబిరాలు విద్యార్థులు సమాజంలో ఏ విధంగా నిజాయితీతో ఉండాలో, సామాజిక పౌరులుగా ఎదగాలో నేర్పుతాయి అని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్ డాక్టర్ వెంకటేశం డాక్టర్ పద్మజ శివ దీప్తి, ఎమ్మెన్నార్ దంత వైద్యశాలకు చెందిన డాక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలోని వైద్య బృందము, అధ్యాపకులు డాక్టర్ విజయ, శ్రావణి, అన్నపూర్ణ, సుగుణవతి, దేవేందర్, నవీన్, రాజశేఖర్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు

# ధ్వంసం చేసిన వారిపై వెంటనే కేసులు నమోదు చేయాలని డిమాండ్ నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి



ఫిరంగి నాలాకు పూర్వ స్థితిని కల్పించాలని వినతి

శంషాబాద్, వాస్తవ తెలంగాణ న్యూస్: ఫిరంగినాలాను ధ్వంసం చేసిన వారిపై అధికారుల పాత్ర పైన కూడా విచారణ జరిపి బాధ్యులపై వెంటనే కేసులు నమోదు చేయాలని చౌదర్ గూడా గ్రామస్తులు రాజేంద్రనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారికి మంగళవారం లికితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆర్డీవో అందుబాటులో లేకపోవడంతో డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ కు ఫిర్యాదు పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్కూడ రెవెన్యూలో గోదాంలు నిర్మిస్తున్న వారు చౌదర్ గూడ గ్రామ పాఠశాల సమీపం నుంచి సుమారు కిలోమీటర్ దూరం వరకు ఫిరంగినాలను ఎలాంటి అనుమతులు లేకుండా అధికారుల సహకారంతో ధ్వంసం చేశారని తెలిపారు. ఇష్టానుసారం నాలాను తవ్వడమే కాకుండా నాలా ఇరువైపుల ఉన్న చెట్లను, నాలా రక్షణ కోసం వేసిన రాళ్ళను సైతం తొలగించారని పేర్కొన్నారు. గతంలో ఎవరు కూడా ఇంత పెద్ద ఎత్తున ఫిరంగినాలను ధ్వంసం చేసిన దాఖలాలు లేవన్నారు. వ్యాపార ప్రయోజనాల కోసం ఫిరంగినాల తవ్వడం వల్ల భవిష్యత్తులో చౌదర్ గుడా గ్రామానికి పక్కనే ఉన్న నర్కూడ గ్రామానికి తీవ్ర నష్టం ఉంటుందన్నారు. అనుమతులు లేకుండా అధికారుల సహకారంతో నాలా ధ్వంసం చేశారని తెలిపారు. నాలా ద్వంసంలో ఇరిగేషన్ రెవెన్యూ అధికారుల హస్తం ఉందని ఆరోపించారు. గత శనివారం ఫిరంగినాల అక్రమంగా అనుమతులు లేకుండా తవ్విన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ కార్యాలయానికి వెళ్ళామని తెలిపారు. గ్రామస్తుల ఫిర్యాదును పట్టించుకోకుండా తాహసిల్దార్ ఫిర్యాదు చేసిన వారిపైనే కేసులు నమోదు చేస్తామని బెదిరించారని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులను, ఎన్నికల స్పెషల్ టీం అధికారులను పిలిపించి భయపెట్టించారని అన్నారు. ఎలక్షన్ కోడ్ ఉందని తహసిల్దార్ కార్యాలయంలో ఎవరు మాట్లాడవద్దని హుకూం జారీ చేస్తూ సిబ్బంది చేత బయటకి గెంటించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫిరంగినాలను తవ్వేసిన విషయం తెలిసినప్పటికీ తహసిల్దార్ క్షేత్ర పరిశీలనకు వెళ్లకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్తులు కాపాడాలని కోరితే దౌర్జన్యం చేయడం ఏందన్నారు. ఇరిగేషన్ అధికారులు ఇచ్చే రిపోర్ట్ ఆధారంగా చర్యలు తీసుకుంటామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా ఫిరంగినాల అంశంలో ఆర్డిఓ వెంటనే జోక్యం చేసుకొని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. బాధ్యులైన వ్యక్తులపైన సంస్థల పైన కేసులు నమోదు చేయాలని సహకరించిన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నీరటి మల్లేష్, తాళ్ల శ్రీనివాస్ ,ఏపూరి పవన్ కుమార్, బక్క అర్జున్, బక్కయాదయ్య ,మునగాల మహేష్, మన్నె శ్యాంసుందర్, పొగాకు మల్లేష్, బక్క రమేష్, బక్క లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కెమికల్ కంపెనీ వల్ల చందాపూర్ గ్రామానికి వచ్చిన పరిస్థితి మా ఉసిరికపల్లి కి రావద్దు అశోక్ సాదుల



శివ్వంపేట వాస్తవ తెలంగాణ న్యూస్: మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని ఉసిరికపల్లి గ్రామంలో "ఫెర్మాక్ బయో ప్రైవేట్ లిమిటెడ్" అనే కెమికల్ పరిశ్రమను నిర్మించడం జరుగుతుందని భారతీయ జనతా పార్టీ యువ నాయకులు అశోక్ సాదుల తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కంపెనీకి సంబంధించి గ్రామ పంచాయతీ నుంచి మరియు హెచ్ఎండిఏ నుంచి ఎలాంటి అనుమతులు రాకుండానే అధికారుల మద్దతుతోని కంపెనీని యదేచ్ఛగా నిర్మించడం జరుగుతుంది. ఇందుకు సంబంధించి మేము గతంలో జిల్లా కలెక్టర్ కి, హెచ్ఎండిఏ అధికారులకు, కాలుష్య నియంత్రణ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఎవరు కూడా ఈ కంపెనీ పై చర్యలు తీసుకోవడం లేదు. ఇలా సరైన అనుమతులు లేని కంపెనీలు నడపడం వల్ల నిన్న హత్నూర మండలంలోని చందాపూర్ గ్రామంలో ఎస్ బి ఆర్గానిక్ పరిశ్రమలో రియాక్టర్స్ పేలి అగ్నిప్రమాదం సంభవించడం జరిగింది. దాదాపుగా ఈ అగ్ని ఆ కంపెనీ నుండి సుమారుగా ఐదు కిలోమీటర్ల దూరం వరకు ఎగసి పడింది. ఈ ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. అలాగే 50 మందికి పైగా గాయపడడం జరిగింది. చందాపూర్ గ్రామానికి వచ్చిన పరిస్థితి మా గ్రామానికి రావద్దు అని మేము అధికారులను, కంపెనీ యాజమాన్యాన్ని హెచ్చరిస్తున్నాం. ఈ కెమికల్ ఫ్యాక్టరీకి మా ఉసిరికపల్లి గ్రామానికి మధ్య దూరం దాదాపుగా అర కిలోమీటర్ కంటే తక్కువ అంటే 300 మీటర్ల వరకు ఉంటుంది. ఈ ఫెర్మాకు బయో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కూడా ఆర్గానిక్ కు సంబంధించినదే రేపు రేపు ఈ ఎస్ బి కంపెనీ ఎలాగైతే పేలి అగ్ని ప్రమాదం సంభవించిందో రాబోయే రోజుల్లో మా గ్రామంలో కూడా ఇలాంటి ప్రమాదాలు జరిగే అవకాశాలు చాలా ఉన్నాయి. కంపెనీ నుండి వెలువడే కెమికల్స్ వల్ల గాలి కాలుష్యం, నీటి కాలుష్యం ,పర్యావరణ కాలుష్యం అవుతుంది. చుట్టూ పచ్చని పంట పొలాలు పక్కనే గ్రామం అందులోని ప్రజలు, పశువులు అనారోగ్యం బారిన పడే అవకాశాలు చాలా ఉన్నాయి. కాబట్టి ఈ యొక్క కంపెనీ నిర్మాణాలను వెంటనే ఆపివేయాలని అధికారులకు కంపెనీ యజమాన్యానికి తెలియజేస్తున్నాము. లేదంటే గ్రామ ప్రజలందరం ఏకమై కంపెనీ ఎదుట మహా ధర్నాకు దిగుతామని తెలియజేశారు.



# వివాహం మహొత్సవ ఆహ్వాన శ్రీమతి పొట్టి శాంతమ్మ

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో శ్రీమతి శ్రీ పెద్దమ్మ శోభారాణి హరికిషన్ సదాశివపేట గార్ల కనిష్ట పుత్రిక ఆరుబడు సుందర పరిమళ కళ్యాణ వేదికపై బంధుమిత్రులతో నూతన వధూవరులను ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు వివాహానికి హాజరైన డిసిసి అధ్యక్షురాలు నిర్మల రెడ్డి కార్యకర్తలు పట్టణ ప్రజలు పాల్గొన్నారు

# రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్ పుట్టిన రోజు వేడుకల్లో ముప్పు శ్రీనివాస్ రెడ్డి.



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ :మేడ్చల్ జిల్లా నాగారం:టిపిసిసి ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్ పుట్టిన రోజు సందర్భంగా నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, యస్ సీ సెల్ అధ్యక్షుడు పంగా సంతోష్ కుమార్, మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# నిర్లక్ష్యం పరిశ్రమలపై కఠిన చర్యలు మంత్రి దామోదర్ రాజనర్సింహ హెచ్చరిక.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి జిల్లా పరిధిలోని కొనసాగుతున్న పలు ప్రైవేట్ పరిశ్రమలు కార్మికుల రక్షణ కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని నిర్లక్ష్యంగా వ్యవహరించే పరిశ్రమలో యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హెచ్చరించారు. బాధితులకు మెరుగైన వైద్య చికిత్స అందించడానికి అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇకనుండి ఏ పరిశ్రమైనా సేఫ్టీ లేకుండా ఉండేటటువంటి పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని ఆయా శాఖలను ఆదేశించారు.

# పేలుడు ఘటన బాధితులకు పరిహారం ఇవ్వాలని మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం : సంగారెడ్డి జిల్లా అత్నూరు మండలం చందాపూర్ లోని ఎస్బిఐ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో గాయపడిన వారిని ఏమన్నా ఆస్పత్రిలో మాజీ మంత్రి హరీష్ రావు మరియు నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి అలాగే పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ ముద్దుల కుటుంబాలను క్షతగాత్రులను ఆదుకోవడంలో ప్రభుత్వం, కంపెనీ యాజమాన్యం గోరంగా విఫలమైందని మృతుల కుటుంబాలకు 50 లక్షల నష్టపరిహారం గాయపడిన వారికి 20,66 కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని హరీష్ రావు పేర్కొన్నారు. హాస్పిటల్ నుంచి కలెక్టర్ వల్లూరు క్రాంతికి ఫోన్ చేసి ఆయన మాట్లాడుతూ మృతులకు ఎలాంటి సౌకర్యంగా లేదని చనిపోయిన కుటుంబాల వారికి అంబులెన్స్ పెట్టి వారి ఊర్లకు పంపియాలని ఆయన తెలిపారు. 25 మందికి గాయాలు కాగా అందులో ఏడుగురు మృత్యువాత పడ్డారని ఆయన సానుభూతి తెలిపారు మృతులందరినీ వాళ్ళ సొంత విలేజ్ లకు వెళ్లాలా చూడాలని తెలిపారు.

# రేపు బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డిలో బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలను ఈ నెల ఐదున నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. ఉదయం 9 గంటలకు ఆర్ అండ్ బి కార్యాలయం పక్కన ఉన్న ఆయన విజ్ఞానానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తామని తెలిపారు. అధికారులు వివిధ సంఘాల నాయకులు ప్రజలు సమయానికి హాజరుకావాలని సూచించారు.

# సంగారెడ్డి 13 ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసి నా ఎస్పీ



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి మండలం హనుమాన్ నగర్ గుడి తండాల్లో అనుమతి లేకుండా మట్టి తరలిస్తున్న 13 ట్రాక్టర్లను స్పెషల్ స్పోర్ట్స్ పోలీసులు గురువారం సీజ్ చేశారు. డాక్టర్లను డ్రైవర్లతో సహా సంగారెడ్డి పట్టణంలో పోలీస్ స్టేషన్కు తరలించారు ఎస్పి రూపేష్ ఆదేశాల మేరకు అక్రమా మట్టి తరలిస్తున్న వాహనదారులపై దాడులు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ మట్టి తరలిస్తున్న వ్యక్తులకు ఎస్పీ రూపేష్ ఇదివరకు చాలాసార్లు అక్రమ మట్టిని తరలించొద్దని ఆదేశాలు తెలిపారని ఆయన పేర్కొన్నారు. సంగారెడ్డి శివారులోని ఎక్కడ అక్రమ మట్టి దందాలు చేసినట్లయితే వారికి శిక్షలు ఉంటాయని ఎస్పి రూపేష్ తెలిపారు.

# మరణించిన కార్మికుల కుటుంబాలకు కోటి పరిహారం ఇవ్వాలి



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :పరిశ్రవ–ంలో జరిగిన ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జయరాజ్ డిమాండ్ చేశారు. ఈ సంగారెడ్డిలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు గాయపడిన కార్మికులకు కార్పొరేట్ రా మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ప్రమాదానికి కారణమైన పరిశ్రమ యజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు సమావేశంలో సిఐటి నాయకులు పాల్గొన్నారు.

# రవాణా రంగ కార్మికుల కోసం ఊపిరి ఉన్నంతవరకు పోరాడిన కామ్రేడ్ కిరణ్ కు విప్లవజోహార్లు ఇఫ్టు రాష్ట్ర నాయకులు తోకల రమేష్ గుజ్జుల సత్యనారాయణ రెడ్డి



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు )గురువారం నాడు ఎన్ టీ పి సి ఇఫ్టు ఆఫీస్ వద్ద ఇఫ్టు రాష్ట్ర నాయకులు వడ్లకొండ కిరణ్ సంస్మరణసభ సిపిఐ మాల్ మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా నాయకులు గూడూరి వైకుంఠం అధ్యక్షతన జరిగింది,ఈ సభలో ఇఫ్టు రాష్ట్ర నాయకులు తోకల రమేష్, గుజ్జుల సత్యనారాయణ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ నిత్యం శ్రామికుడు కార్మిక వర్గ నాయకుడు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకుడు టీపిఏఎండబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు కిరణ్ మార్చి 21 అనారోగ్యంతో అమరుడయ్యాడు కిరణ్ ఆటో డ్రైవర్ గా ఆటో రంగంలో స్థిరపడ్డాడు హైదరాబాదు రంగారెడ్డి మేడ్చల్ జిల్లాలతో పాటు యూనియన్ రాష్ట్రవ్యాప్తంగా విస్తరింప చేయడంలో క్రియాశీలక పాత్ర పోషించాడు ఆంధ్రప్రదేశ్లో ఉన్న ఆటో యూనియన్ తో సంబంధాలు కలిగి ఉద్యమాభివృద్ధికి అనేక సలహాలు సూచనలు అందించాడు హైదరాబాదు నగరంలో ఆటో రంగా కార్మికులకు సొంత ఇళ్ళ కోసం ఉద్యమించినటువంటి వ్యక్తి అంతేకాకుండా హైదరాబాదులోని జవహర్ నగర్ ఏరియాలోని ప్రగతి నగర్ బస్తీ నిర్మాణానికి పార్టీ నాయకత్వం తో పాటు ముందుండి గుడిసెల నిర్మాణం చేయించాడు ఆటో డ్రైవర్లపై ఆర్ టి ఓ కమిషనర్ అధికారుల దౌర్జన్యాలు పెనాల్టీలకు వ్యతిరేకంగా నిలబడి హైదరాబాదులో ఆటో డ్రైవర్లకు గుర్తింపు పొందిన నాయకుడు అయ్యాడు ఆటో స్టాండ్ లు ఏర్పాటు చేసినటువంటివ్యక్తి కిరణ్ అట్లాంటి కిరణ్ చనిపోవడం బాధాకరమని అన్నారు కిరణ్ ఆశయ సాధన కోసం పని చేసినప్పుడు మాత్రమే ఆ వీరుడికి నిజమైన నివాళి అర్పించిన వాళ్ళమవుతామని అన్నారు కామ్రేడ్ కిరణ్ ఆశయాలు ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు లిఈ సంస్మరణ సభలో సిపిఐ మాల్ మాస్ ప్రజాపంథా జిల్లా నాయకులు అదేపు శంకర్, మార్త రాములు, గూడూరు వైకుంఠం, కలువల రాయమల్లు, తూళ్ళ శంకర్, నాని, రాజేశ్వరి ,కమలమ్మ రాజయ్య శంకర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028